# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 28, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




## రాజరాజేశ్వరున్ని దర్శించుకున్న భువనేశ్వర పీఠం స్వామి



వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని భువనేశ్వరీ పీఠం స్వామి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి శుక్రవారం దర్శించచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు స్వస్తితో వారికి స్వాగతం పలికారు.

2లో...

# ఇసుక మాఫీయాకు కొత్త రహదారి

- దొరికితే సర్కారు వేలం పాట ఇసుక.. లేకపోతే ఇక రహదారే
- అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం
- ఇప్పటికే 10 లారీలు.. 300 ట్రాక్టర్లలను కోర్టుకు బైండోవర్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ ఇసుక దందా.. గంజాయి రవాణా, మత్తు పదార్దాల రవాణాపై దృష్టి సారించడంతో.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాకు బ్రేకులు పడ్డాయి. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి హుజురాబాద్ సబ్ డివిజన్‌లో ఇసుక అక్రమ రవాణాపై ఇక్కడి పోలీసు అధికారులకు కట్టుదిట్టమైన ఆదేశాలు ఇవ్వడంతో జమ్మికుంట, వీణవంక, హుజురాబాద్, ఇల్లందకుంట మండలాల నుండి బిజిగిరీషరీఫ్ మానేరు పరివాహక ప్రాంతం నుండి హన్మకొండ, వరంగల్, హైద్రాబాద్ ప్రాంతాలకు అక్రమంగా రవాణా జరిగే ఇసుక మాఫీయా అగడాలపై.. గత నాలుగు మాసాలుగా ఈ ప్రాంత పోలీసులు ఉక్కుపాదం మోపడంతో.. ఇసుక మాఫీయాకు ఎక్కడిక్కడ అడ్డుకట్టలు వేయడంతో ఇసుక దందా నడిపించే వారు.. దిక్కుతోచని స్థితిలో.. వారి రూట్‌నే సపరేట్ చేసుకున్నారు.

2 లో..







కలెక్టర్ పమేలా సత్పతి

16లో...

## కొండాలక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

కరీంనగర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

## పెండింగ్ టియుఎఫ్ఐడిసి పనులు పూర్తి చేయాలి

- మున్సిపల్ ఆదాయం పెంపుదలకు ప్రణాళికబద్ధంగా చర్యలు
- పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధిపై సమీక్ష
- క్షేత్ర స్థాయిలో పనులను పర్యవేక్షించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి మున్సిపాలిటీపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.



2 లో..

# త్వరగా పెండింగ్ టియుఎఫ్ఐడిసి పనులు పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి...

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి మున్సిపాలిటీపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో పెండింగ్ ఉన్నటువంటి టియుఎఫ్ఐడిసి పనులు త్వరగా పూర్తి చేయాలని, అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణంలో దుకాణ యాజమానులు ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మున్సిపల్ ఆదాయం పెంపుదలకు దృష్టి సారించి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గైరెడ్డిపేట దగ్గరలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్, వ్యవసాయ మార్కెట్‌లోని నిర్మాణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్ మోడ్రన్ మార్కెట్, ఎస్సీ బాలికల హాస్టల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ టిపిఎస్ వినయ్, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ఇసుక మాఫీయాకు.. కొత్త రహదారి

మొదటి పేజి తరువాయి...

జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ప్రాంతాల నుండి నిత్యం జరిగే ఇసుక అక్రమ రవాణాపై జమ్మికుంట పోలీసులు నిఘా వేయడంతో మూడు మండలాల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గడిచిన నాలుగు మాసాల కాలంలోనే 10 లారీలు, సుమారు 300 ట్రాక్టర్లను పట్టుకుని, పోలీసులు కేసులు నమోదు చేసి, హుజురాబాద్ కోర్టు ముందు బైండోవర్ చేసి, జరిమానాలు విధించారు. దీనితో దిక్కుతోచని ఇసుక వ్యాపారులు వారి దారులను యూటర్న్ తీసుకుని నెల రోజులుగా రహదారులుగా మార్చుకున్నారు. జమ్మికుంట మండలంలోని తనుగుల సమీపంలో గల పరిమళకాలనీలో కొంత కాలం క్రితం ఇసుక అక్రమ రవాణా దారులు, పోలీసులు, రెవెన్యూ, గనుల శాఖ అధికారుల కళ్లుకప్పి సుమారు 1500 ట్రాక్టర్ల ఇసుకను నిలువ చేసుకుని, అడ్డదారిలో అమ్ముకునేందుకు సన్నద్ధం కాగా, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు డంపును గుర్తించి, గతంలో సీజ్ చేసారు. ఈ అక్రమ ఇసుకను జమ్మికుంట రెవెన్యూ అధికారులు, జిల్లా ఉన్నతాధికారుల ఆధేశాలతో వేలం పాట నిర్వహించగా.. 53లక్షల రూపాయలకు కాంట్రాక్టర్లు దక్కించుకున్నారు. ప్రభుత్వ వేలం పాట ద్వారా ఇసుక నిల్వలను దక్కించుకున్న పలువురు కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమ మార్గంలో తరలిస్తున్నారని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో గురువారం రాత్రి పోలీస్ విజిలెన్స్ ఉన్నతాధికారులు, స్థానిక జమ్మికుంట పోలీసుల ఆధ్వర్యంలో వరంగల్‌కు తరలిపోతున్న నాలుగు లారీలను పట్టుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసులు నమోదు చేసారు. ప్రభుత్వ వేలం పాటలో 1500 ట్రాక్టర్ల ఇసుకను దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారంగా వేబిల్‌తో యుక్తంగా డేట్, సమయం, ఇసుక రిచ్ ప్రాంతం నుండి ఇసుక తరలించే ప్రాంతం వరకు నియమాలు పాటించి, రవాణా చేయవల్సి ఉంటుంది. వాటన్నింటికి తిలోదకాలు ఇచ్చి.. రేయింబగళ్లు గత కొంత కాలంగా ట్రాక్టర్లు, లారీలలో వరంగల్ లాంటి ప్రాంతాలకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. జమ్మికుంట పోలీసులు లారీలను, ట్రాక్టర్లను పట్టుకుంటే ఇది పరిమళ కాలనీ వేలం పాటలో వచ్చిన ఇసుకగా బుకాయిస్తున్నారు.. పట్టుబడకపోతే ఇసుక అక్రమ రవాణా చేసే వారు వారి దారిని రహదారి చేసుకుని, సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నారు.



**ఇసుక డంపు.. కాంట్రాక్టర్ల పాలిట అక్షయపాత్రగా మారింది..** రెవెన్యూ అధికారుల వేలం పాటలో 53లక్షలకు 1500 ట్రాక్టర్ల ఇసుకను దక్కించుకున్న వారు.. ఆనాటి నుండి రోజుకు 40-50 లారీలు, 20 ట్రాక్టర్లు 15రోజులుగా ఇసుక డంపు నుండి తరలిస్తూ.. నాలుగు వేలకు ఒక ట్రాక్టర్ ట్రిప్పు, 40వేలకు ఒక లారీ ట్రిప్పు చొప్పున ఇష్టారాజ్యంగా అమ్ముకుంటున్న ఆ డంపులో నిత్యం మానేరు వాగునుండి రోజుకు 50-100 ట్రాక్టర్ల ఇసుక యధావిధిగా డంపులో తీసుకువచ్చి పోస్తుండడంతో వేలం పాటలో దక్కిన ఇసుక డంపు, ఇసుక కాం ట్రాక్టర్లకు అక్షయపాత్రగా మారిపోయింది. 24గంటలు ప్రతినిత్యం పరిమళ కాలనీ నుండి ఇసుక ఎంత తరలించిన ఎప్పటిలాగే ఇసుక నిల్వలు ప్రజలకు, ఒవెన్యూ పోలీస్ అదికారులకు అలాగే దర్శనమిస్తుండడంతో జమ్మికుంట ప్రాంత వాసులు జిల్లా ఉన్నతాధికారులకు, స్థానిక పోలీసులకు కొద్ది రోజులుగా ఫిర్యాదు అందుతున్నాయి. జమ్మికుంట పరిసర ప్రాంతాలలో పట్టుబడ్డ ప్రతి ఇసుక ట్రాక్టర్ వేలం పాట ఇసుక అని చెబుతున్నారు. వేలం పాటలో కాంట్రాక్టర్లు దక్కించుకున్నది.. సుమారు 1500 ట్రాక్టర్ల ఇసుక మాత్రమే కానీ.. లక్ష ట్రాక్టర్ల ఇసుక కాదన్న విషయం.. ఇసుక రవాణదారులు గుర్తించుకోవాలి.. దీనితో జమ్మికుంట, ఇల్లందకుంట ప్రాంతాల నుండి తరలిపోయే ఇసుక ట్రాక్టర్లు, లారీలను చూసి, ఈ ప్రాంత పోలీసు అధికారులు అవాక్కయిపోతున్నారు.

**ఇడియట్ సినిమాను గుర్తుకు తెచ్చిన ఇసుక అక్రమ రవాణదారులు..** గతంలో వచ్చిన ఇడియట్ సినిమాలో కామెడీ పాత్ర చేసిన అలీ ప్రతిరోజు ఒక సైకిల్ మోటర్‌పై ఒక ఇసుక బత్తను ముందు పెట్టుకుని వెళ్తుంటాడు. అతని మీద అనుమానం వచ్చిన పోలీసులు పలుమార్లు అతని బస్తాను పరిశీలించిన అది ఇసుక.. ఇసుకను ఏమి చేస్తావు.. అని పోలీసులు ఆ సీన్‌లో ప్రశ్నిస్తే.. పొలంలో చల్లుతానని జవాబు చెబుతాడు.. ఇంతకి ప్రతినిత్యం దొంగలించిన ఒక మోటర్ సైకిల్‌ను తీసుకెళ్తుంటాడు అన్న విషయం పోలీసులకు చివరకు బయటకు పడుతుంది. అదే సీన్‌ను గుర్తుకు చేస్తూ.. 20రోజులుగా వందలాది లారీలు, వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణ వరంగల్, హన్మకొండ ప్రాంతాలకు జరిగిన అక్కడ పరిమళ కాలనీలో వేలం పాటలో దక్కించుకున్న ఇసుక కుప్పల నిల్వలు ఇంచువరకైన తగ్గకపోవడం పోలీసులు, రెవెన్యూ, మైన్స్ శాఖల అధికారులతో పాటు ఈ ప్రాంత ప్రజలను తీవ్ర విస్మయానికి గురిచేస్తుంది. ఈ అక్రమ రవాణాపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందడంతో.. హుజురాబాద్ డివిజన్‌లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణపై ఉక్కుపాదం మోపుతున్నారు.

**ఈ ఇసుక అక్రమ రవాణకు అండగా ఉన్న నేతలు ఎవరు..?**

బిజిగిరిషరీఫ్ మానేరు పరివాహక ప్రాంతం నుండి ప్రతియేట లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుక రాష్ట్ర నలుమూలాల రవాణ జరుగుతుంటే ఈ ప్రాంత రైతులకు భూగర్భ జలాలు ఇంకిపోయి, బావులు, బోరుబావులు, మంచినీటి బావుల్లో నీటి కొరత ఎర్పడి, పంటలు ఎండిపోయిన సంఘటనలు కోకొల్లాలు, ఈ ప్రాంత రైతాంగానికి ఇంత నష్టం జరుగుతున్న ఈ ప్రాంతంలో పేద, మధ్యతరగతి, ఇతర ఉన్నత వర్గాల వారు మిల్లులు, నిర్మాణాల కోసం చివరకు గరీబు కుటుంబం ఇందిరమ్మ పథకం కింద లాట్రీన్, బాత్రూమ్ కట్టుకుందామన్న అర ట్రాక్టర్ ఇసుక దొరకదు.. ఈ ప్రాంతాల వారు ఇసుక కోసం పడిగాపులు కాస్తారు.. 1500 రూపాయలకు ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక లభించే కాడా.. అక్రమార్గంలో నాలుగువేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఈ దుస్థితి రావడానికి కారాకులు ఎవరు..? ఈ ప్రాంత ప్రజల కనీస అవసరాలు ఇక్కడి వివిధ రాజకీయ పార్టీల నేతలకు పట్టవా..? రాజకీయ నాయకుల అండదండలు లేనిదే.. ఈ ప్రాంతంలో లభించే ఇసుక సరిహద్దులు దాటి.. జిల్లాలు దాటి.. పోతున్న ఈ ఇసుక దందాలో నేతల ప్రమేయం రవాణదారులకు వారి అండదండలు ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన నాయకులు, ప్రజల అవసరాన్ని గుర్తించి.. ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ నిబంధనల మేరకు లోబడి ఒక లోకల్ ఇసుక రిచ్‌ను ఏర్పాటు చేయాలని, హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు నాయకులను, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు.





## రాజరాజేశ్వరున్ని దర్శించుకున్న భువనేశ్వర పీఠం స్వామి

మొదటి పేజి తరువాయి...

పీఠాధిపతులు ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం ఆలయ ఈవో వినోద్ రెడ్డి వారికకి స్వామి వారి కల్యాణ మండపంలో ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, నరసింహా చారి, యదులాపురపు శివ ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ జయంతి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు తొలి దశ తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌లు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన కొండ లక్ష్మణ్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నగర మైనారిటీ అధ్యక్షుడు షౌకత్, చంద్రశేఖర్, అరె రవి గౌడ్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, అస్మత్ ఆలీ, శ్రీనివాస్ అనుమల్ల, ఉమశంకర్, మైనార్టీ నాయకుడు నయీమ్ పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్‌గా వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్ చైర్మన్‌గా వెలిచాల రాజేందర్ రావు ఎన్నికైనట్లు తెలిపారు. గురువారం కరీంనగర్లోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ, ఎలక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అందులో కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట సెక్రెటరీ, అబ్జర్వర్‌గా ఈ రామ్ చందర్, స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్‌గా యోగా కోచ్ ఈ కిష్టయ్య, ఒలంపిక్ అసోసియేషన్ నుంచి ఎన్ సిద్దారెడ్డి అబ్జర్వర్‌గా, ఎలక్షన్ ఆఫీసర్ గా చొప్పదండి పీడీ ఏ కృష్ణ వ్యవహరించారు. అందులో ప్యాటరన్‌గా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్‌రావు, అధ్యక్షుడిగా చెన్నాడి అమిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ సంపత్ రావు, వైస్ ప్రెసిడెంట్లుగా పీ అనుకర్, మల్లేష్ గౌడ్, ఎల్లాగౌడ్, సునీల్ రెడ్డి, సెక్రెటరీగా బి. మల్లేష్‌గౌడ్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఆర్గనైజేషన్ సెక్రెటరీగా సుధాకర్, టెక్నికల్ చైర్మన్‌గా ఎన్. లక్ష్మినారాయణ, రెఫరీ బోర్డు చైర్మన్‌గా డీ.వీరన్న, సంయుక్త కార్యదర్శిగా ఏ పద్మను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గాన్ని ఎలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు.



# మూడు తరాల ఉద్యమ నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

## ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మూడు తరాల ఉద్యమ నాయకులు కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ గాంధీ స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ తొలితరం ఉద్యమకారులు,మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా హైదరాబాద్ నడి ఒడ్డున బలదృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడు,మూడు తరాల ఉద్యమ నాయకుడు,తెలంగాణే శ్వాసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి 90 ఏళ్ల వయస్సులో జంతర్‌మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది,అలాంటి ఎందరో త్యాగాలు తుదకు మనందరం పోరాడితేనే ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం,తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గిరి నాగభూషణం,బండ శంకర్,పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు సభ్యులు,పద్మశాలి కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పోషన్ మహాన్ లో పిల్లల ఆరోగ్య సంరక్షణ

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోషన్ మహాన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.పిల్లల ఎత్తు,బరువు,కొలతలు చూశారు.అందరూ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు ,సామ్ మామ్ పిల్లలను గుర్తించారు.అదేవిధంగా బాలామృతం గురించి వివరించి అందించారు.పిల్లలకు అక్షరాభ్యాసం,అన్నప్రాసన చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద,టీచర్స్ లావణ్య,సుగుణ,బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## కాకతీయ హైస్కూల్లో నమూన ఎన్నికల నిర్వాహణ

రామగిరి-ప్రభాతవార్త

కాకతీయ పాఠశాలలో హెడ్ బాయ్,హెడ్ గర్ల్ కొరకు శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలలో పాఠశాలలోని విద్యార్థులందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం,ఎన్నికల నిర్వాహణ ఎలా ఉంటుంది,మన ప్రజాస్వామ్య దేశంలో పెద్దలను ఎలా ఎన్నుకుంటారో,అనే విషయమై పిల్లలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించుటకై ఈ ఎన్నికలను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్ తెలిపారు.ఈ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్‌గా కృష్ణమూర్తి మరియు పాఠశాల సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొన్నారు.ఈ ఎన్నికలలో హెడ్ గర్ల్ గా ఎన్ అరణ్య లక్ష్మి,హెడ్ బాయ్ గా కె వినయ్ వర్మ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అడిషనల్ డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



టిజిఎస్‌పి 13వ బెటాలియన్, గుడిపేట మంచిర్యాల సందర్శనకు వచ్చిన హైదరాబాద్ అడిషనల్ డిజిపి బెటాలియన్స్ సంజయ్ కుమార్ జైన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

## ఉద్యోగంలో బదిలీ అనేది సహజం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఉద్యోగంలో బదిలీ అనేది సహజమని కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, సలీం బేగ్ అన్నారు. రామగుండం గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన టీచర్లకు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ అధ్యక్షతన శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కొప్పుల మాధవి, పేరెంట్స్ కమిటీ బాడె క్రాంతి కుమార్, దుర్గం మురళీధర్, సంకె సతీష్, రాజేశ్వర్, శేఖర్, భాగ్యలక్ష్మి, తిరుమల, కన్నం సంపత్, మాధవి, మంగ, పల్లె శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పావని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు గురుకుల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గురుకుల ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్,వద్దధర్నా శనివారం ఉదయం 10 గంటలకు ఇందిరా చౌక్ వద్ద ధర్నా నిర్వహించనున్న మహాధర్నాకు జిల్లాలోని గురుకుల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్‌సుందర్,అంబటి భూమేశ్వర్,ఉపాధ్యక్షులు డా.టి.శ్రీనివాస్ కోరారు.అశాస్త్రీయమైన పాఠశాల పనివేళలు,పాఠశాలల సొంత భవనాల నిర్మాణం,కేర్ టేకర్ నియామకం,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు రెగ్యులరైజేషన్ తదితర 24 డిమాండ్లపై చేపట్టనున్న ఈ మహాధర్నా కార్యక్రమానికి గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు అధిక మొత్తంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## డ్రైనేజీ పైకప్పును తీసివేయాలని కోరుతూ వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి 29వ వార్డు సుభాష్ నగర్‌లో డ్రైనేజీ సమస్యపై హైదరాబాద్‌లో ఇందిరా భవన్‌లో జరిగిన ప్రజాదర్బార్‌లో మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం వినతి పత్రాన్ని సమర్పించారు. 29వ వార్డు మెయిన్ డ్రైనేజ్ వర్షపు నీరు, డ్రైనేజీ నీరు అన్ని కూడా ఆ డ్రైనేజీలోకే పోవాలని, ఇరువైపులా వారు 22 ఫీట్ల డ్రైనేజ్‌ను చిన్నగా చేసి నిర్మాణాలు చేపట్టారని, డ్రైనేజ్‌పైనే సిసి రోడ్డు వేసుకొని రోడ్డుగా వాడుతున్నారని, పోలీస్ స్టేషన్ సుభాష్ నగర్ వర్షపు నీరు ఆగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే డ్రైనేజీ పైకప్పును తీసివేయాలని కోరారు.

## గోదావరి నది తీరాన స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థానిక గోదావరి నది తీరాన సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి తీరాన పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది జీవితంలో భాగం చేసుకోవాలని,పరిసరాలలో చెత్త చెదారం పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గోదావరి నది పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం రాంమోహన్, ఎఐటియుసి ప్రతినిధి రంగు శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, సర్వే అధికారి ప్రభాకర్, సీనియర్ పిఒ హనుమత రావు, అశోక్ రావు, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

జమ్మికుంట, ప్రభాత వార్త:

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పేర్కొన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని, 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచిన వ్యక్తి అనిఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, కౌన్సిలర్లు రావికంటి రాజు, దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, పొనగంటి విజయ లక్ష్మి, మల్లయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చెరువులో ప్రమాదవశాత్తు పడి బర్ల కాపరి మృతి

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో ఊరి మీద బర్రెలను కాసుకుంటూ జీవిస్తున్న సుంకె పెద్ద గంగయ్య(55) ప్రమాదవశాత్తు బర్రెలను కాస్తూ చెరువులో పడి మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే చిన్నాపూర్ శివర్లో ఉన్న యాదగిరి చెరువు దగ్గర బర్ల కాసుకుంటూ ఉండగా చెరువులో బర్ల బయటికి రాకపోవడంతో చెరువులో దిగి బర్లను చెరువు లోనుండి బయటకు పంపించే క్రమంలో ఊపిరి అందక చెరువులోనే తుది శ్వాస విడిచాడు.అక్కడే ఉన్న కొందరు మునిగి మృతి చెందిన గంగయ్యను చూసి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై శ్రీధర్‌రెడ్డి వారి బృందంతో కలిసి శవాన్ని బయటకు తీసారు.గంగయ్య భార్య లక్ష్మి వివరాల మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

## పాత కక్షలతో దాడి...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని ఏ వ్యక్తి పై దాడి చేసిన ఘటన తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం జరిగింది.జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా మల్హర్ మండలం పెద్దతూండ్ల గ్రామానికి చెందిన కందుగు శ్రీనివాస్ అతని స్నేహితుడు మధుతో కలిసి చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి ద్విచక్రవాహనంపై వచ్చాడు.పని పూర్తి చేసుకొని తిరిగి వెళ్తుండగా రామంచకు చెందిన వనాల శ్రీనివాస్,గొట్టిపర్తి రవిగౌడ్,మెరుగు రమేష్ గౌడ్,అంబీగాల శ్రీనివాస్ మరికొంత మందితో కలిసి అడ్డగించి కర్రలతో,రాళ్లతో దాడిచేశారు. ఈ ఘటనలో మధు తప్పించుకోగా,శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు.అతడిని ఆస్పత్రికితరలించారు.ఈ మేరకు క్షతగాత్రుడి సోదరుడు కందుగుల రాజశేఖర్ ఎల్‌ఎండీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో మద్ది అనిత(38) అనే వివాహిత తన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతిచెందినట్లు మానకొండూర్ సీఐ స్వామి శుక్రవారం తెలిపారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన మద్ది సమ్మయ్యకు ఇద్దరు భార్యలు, మొదటి భార్య గత కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందింది. వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన అనితను రెండో వివాహంగా సమ్మయ్య చేసుకున్నాడు. ఆయనకు మొదటి భార్య కొడుకు, రెండవ భార్యకు కూతురు ఉన్నారు. వీరి దాంపత్య జీవితం సజావుగా సాగుతుంది. రోజులాగే వ్యవసాయ పొలాల వద్దకు భర్త సమ్మయ్య మృతురాలు అనిత వెళ్లి పనినిమిత్తం వ్యవసాయ బావివద్ద ఒడ్డున అనిత నడుస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతిచెందింది. గ్రామస్తుల సమాచారం మేరకు స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వ్యవసాయ బావిలోనుండి బయటకు తీశారు. మృతురాలి తల్లి భూదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మానకొండూర్ సీఐ స్వామి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## కమలాపూర్ సామాజిక హెల్త్ సెంటర్ లో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) లో 108 అంబులెన్స్ ను ప్రోగ్రాం మేనేజర్లు పాటి శివ కుమార్ (వరంగల్), లక్ష్మణ్ (హన్మకొండ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. 108, 102, వాహన రికార్డులు, పనితీరును సమీక్షించారు. వైద్య పరికరాలు, సామాగ్రిని తనిఖీ చేశారు. ఎటువంటి రిమార్క్ లేకుండా వ్యవహరించాలని, సిబ్బందికి తగిన సూచనలు తెలియజేస్తూ మెరుగైన వైద్యం అందిస్తూ ఎప్పటికప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి అధునాతన టెక్నాలజీతో కాల్ వచ్చిన వెంటనే స్పందిస్తూ సంఘటన జరిగిన స్థలానికి త్వరగా చేరుకొని నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. రోగులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి శ్రీనివాస్, పైలట్ కుమారస్వామి పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ వచ్చే వరకు నిరంతర ఉద్యమాలు చేసిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీయని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ 109వ జయంతి సందర్భంగా పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయ్యే వరకు తనకు ఎలాంటి పదవులు వద్దని శపథం చేసిన మహోన్నత వ్యక్తియని కొనియాడారు. బీజేపీ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, పెండెం గణేష్, జిందం లక్ష్మీనారాయణలతో పాటూ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

కొండా లక్ష్మణ్ బాపూజీ యువతకు ఆదర్శం

తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరాలకు ఆదర్శ ప్రాయమని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ తెలంగాణ కోసం తన సొంత హోస్టల్ త్యాగం చేసి 97సంవత్సరాల వయసులో ఢిల్లీలో తెలంగాణ కోసం పోరాటం చేసిన మహాయోధుడని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం, నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి జెట్టి లింగం, సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి, నర్సయ్య, రాజన్న, నారాయణరెడ్డి, ఆడెపు మధు, చింత రూపలత, అశోక్, కవిత, రమేష్, వేణు, సహదేవ్, మహమ్మద్, సత్యనారాయణ, భాస్కర్, భూమయ్య, సదానందచారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని గణేశ్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహిస్తున్న దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులు, పాత్రికేయులతో శుక్రవారం ఆవిష్కరించారు. గణేశ్ నవదుర్గా మండలి మండలాధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లాడుతూ గణేశ్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో గత 47సంవత్సరాలుగా దుర్గా శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు 9రోజుల పాటూ శైలపుత్రి అలంకరణ, బ్రహ్మచారి అలంకరణ, చంద్రఘంట, కుష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి అవతారాలలో భక్తులకు దర్శనమి వ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గా మండలి కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, పూజారి రామ్‌శర్మ, సభ్యులు కటుకం గంగారాం, సంకు అశోక్, చింతకింది సత్యనారాయణ, గాజుల రమేష్, చింత కృష్ణ, కటుకం రాజశేఖర్, విజయ్, కార్తీక్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గతంలో నిన్నెందుకు పార్టీ నుండి సస్పెండ్ చేశాడు

**- జువ్వాడి**

కోరుట్ల, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును గతంలో కేసీఆర్ నిన్ను టీఆర్ఎస్ పార్టీ నుండి ఎందుకు బహిష్కరించాడో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. స్థానిక జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బులు తీసుకొని దొంగ ఓటు వేశాడని ఆరోపిస్తూ టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును టీఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరించిన విషయం నిజం కాదా, ఇది నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమని అలాంటి నువ్వు సీయం రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిపై నిరాధార ఆరోపణలు చేస్తే కోరుట్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా చూస్తు ఊరుకోరని తగిన బుద్ది చెప్తారని హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎలాల వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సదానందచారి, నేమూరి భూమయ్య, రఫీ, రాజేశ్వర్, కిష్టగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జీఓ 25ను రద్దు చేయాలి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

అనాలోచిత, అసంబద్ధమైన జీఓ 25ను రద్దు చేసి, తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ఉపాధ్యాయ జేఏసీ నాయకులు అన్నారు. పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ కోరుట్ల స్కూల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ డీఏ బకాయిలు, పీఆర్సీను వెంటనే దసరా పండగ కానుకగా ప్రకటించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోస్టు మంజూరీ చేసి వెంటనే బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నియమించాలన్నారు. కంట్రిబ్యూటరీ, పెన్షన్, స్కీమ్‌ను వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఇవ్వాలని కోరుతూ ప్లే కార్డ్స్‌తో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యా సంఘ టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు నకుమల్ల నర్సయ్య, అంకం దామోదర్, పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ, తపస్, అనీల్, శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

**- ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

పెగడపల్లి- ప్రభాతవార్త :

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని పద్మశాలి మండల అధ్యక్షులు గాజుల గంగమల్లేశం అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, మండల తహసీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ది చెందాలని ఆకాక్షించారని, మంత్రి పదవిని కూడ తృణప్రాయంగా వదిలిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేసి చూపడమే బాపూజీకి మనం అందించే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో మహేందర్, నయాబ్ తహసీల్దార్ రాజశేఖర్, ఆర్ఐ శ్రీనివాస్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం, ప్రధాన కార్యదర్శి అందె వెంకటేశం, నాయకులు చింతకింది అనసూర్య, ఎలగొండ క్రిష్ణహరి, బోగ గోపి, బోగ గంగాధర్, బింగి తిరుపతి, సాంబారి లక్ష్మీనారయణ బద్రి, మహేశుని శంకరయ్య, వివిధ గ్రామాల పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.






# స్వచ్ఛతా హి సేవాలో వరల్డ్ టూరిజం డే

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



స్వచ్ఛతా హి సేవా 2024లో భాగంగా ప్రజల భాగస్వామ్యం, అవగాహన, న్యాయవాదం కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక మినీట్యాంక్‌బండ్ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటాలని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా కోరుట్ల స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరి ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, రమేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థు లకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్, వైటీపీ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, ఫాతిమ, ఎన్ఎస్ఎస్ గంగప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, ఇమ్రాన్‌ఖాన్, మొయొజొద్దీన్, ప్రశాంత్, సుబ్రహ్మణం, స్వరూప, నవీన, అమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న కొండగట్టులో ఆలయ అర్చకులకు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ప్రధాన ద్వాదశ దేవాలయాల అర్చకులకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న అర్చకులకు బృందావన్ రిసార్ట్ వేదికగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రిసార్ట్ అధినేత మర్రిపెల్లి కొండల్‌రావు, సంక్షేమ వేదిక కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం రాజ్‌ఉజ్వల తెలిపారు. సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాస్‌లు అధ్యక్షతన ముఖ్య అతిథిలుగా తత్త్వం చారిటబుల్ ట్రస్ట్ అధినేత బంగారయ్యశర్మ, శృంగేరి ఆస్థాన పండితులు పురాణ వాచస్పతి పురాణం మహేశ్వరశర్మ, బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరిసింహచార్యులు, మారుమూల వెంకటరమణశర్మ, నంబి వేణుగోపాల్‌చార్య, కౌశిక్, విష్ణుదాస్, శ్రీకాంత్, సంఘ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, మహిళా సభ్యులు, అర్చకులు హాజరవుతారని బ్రాహ్మణ మిత్రులంతా కుటుంబ సమేతంగా విజయవంతం చేయాలని తెలిపారు.

# ప్రతీ ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పద్మవాణి, సొసైటీ లింక్ వర్కర్ ఎన్.సంజీవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పద్మవాణి సొసైటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ఐవి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇక్కడ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

# మహిళా సంఘాల ఆర్థిక స్వావలంభనకు ప్రభుత్వం కృషి

### మహిళా శక్తి యూనిట్‌ని ప్రారంభం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం సోమన్‌పల్లి గ్రామానికి చెందిన మహిళ సంఘ సభ్యురాలి ఐకాన్ బ్యూటీ పార్లర్‌ను జగిత్యాల పట్టణంలో వేణుగోపాల స్వామిని దేవాలయం దగ్గర జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం మహిళా శక్తి అనే కార్యక్రమం ద్వారా బ్యాంక్ లింకేజీ బ్యాంక్ రుణాలు అందించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వివిధ రకాల యూనిట్లను నెలకొల్పి ప్రోత్సహించడం జరుగుతుందని యుబిఐ బ్రాంచీ వారు జిల్లాలోని లఖపతి దీదీ కార్యక్రమం కింద ఈ యూనిట్ కోసం రుణాన్ని అందించడం చాలా అభినందనీయమని అలాగే ఇంకా మహిళా సంఘాల వారు మంచి మంచి యూనిట్లను నెలకొల్పి అభివృద్ధి చెందాలని అందుకోసం మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో రఘువరన్,వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు టివి సత్యం,టివి సూర్యం,బాల ముకుందం,కూతురు రాజేష్,రమణ,శ్రీనివాస్‌రావు ,సత్తన్న,రవి,మహేష్,సత్తక్క,లీడ్ బ్యాంక్ మేనేజర్ యుబిఐ బ్రాంచీ మేనేజర్ అధికారులు ఐకెపి ఎపియం సిసిలు సిబ్బంది మండల సమాఖ్య గ్రామ సమాఖ్య సభ్యులు మహిళా సంఘాల సభ్యులు వివోఏలు తదితరులు హాజరయ్యారు.

# బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా పరిషత్ తొలి చైర్మన్ దావ వసంతసురేష్

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో బీర్‌పూర్ నుండి ఇంద్రనగర్‌కు వెళ్లే కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జి క్రింద బేస్మెంట్ కూలిపోయి ప్రమాదకరంగా మారినందున తక్షణమే బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించి పూర్తి చేయాలని జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ప్రభుత్వానికి,జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.బీర్‌పూర్ మండలం నాయకులు,రైతులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు.ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ బీర్‌పూర్ బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని,ఎటువంటి ప్రమాదం జరగక ముందే త్వరితగతిన నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు ప్రజా రవాణాకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసేందుకు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి



చేశారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్‌రావు,మాజీ ఎంపిపి కొల్ముల రమణతో పాటు స్థానిక నాయకులు జలేంధర్,హరీష్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యువటూరిజం

### -క్లబ్ పొలస్తీశ్వర స్వామి వారి ఆలయ సందర్శన

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ జగిత్యాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పొలాసలోని పొలస్తీశ్వర స్వామి వారి ఆలయ సందర్శన చేయడం జరిగింది.ఈ సందర్భంగా యువ టూరిజం క్లబ్ సభ్యులకు ఆలయ విశిష్టతను తెలియజేస్తూ ఆలయ ప్రస్థానాన్ని విద్యార్థులకు వివరించారు.జగిత్యాలకు వెయ్యేళ్లకు ముందే పొలాస రాజ్యం పేరుతో ఈ ప్రాంతం పేరు పొందింది.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఆసియా కుంభమేళాగా పిలువబడే సమక్క సారక్క జాతరకు పొలవాస రాజ్యానికి సంబంధం ఉంది.పొలవాస రాజైన మేడరాజు కుతురుని పగిద్దరాజుకు ఇచ్చి వివాహం చేయడం ఈ పొలవాస ప్రత్యేకత.ఇక్కడ పొలస్తేశ్వర స్వామి ప్రత్యేకతను వివరించే శాసనం కలదు.చరిత్ర కలిగిన ఇలాంటి ఆలయాల సందర్శన విద్యార్థులను చారిత్రక విషయాల పట్ల ఎంతో ఆకర్షితులను చేస్తుందని యువ టూరిజం క్లబ్ సమన్వయ కర్తసాయి మధుకర్ వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆడేపు శ్రీనివాస్,యువ టూరిజం క్లబ్ సమన్వయ కర్త సాయి మధుకర్,అద్యాపకులు సుప్రియ రజిత,స్వప్న,రామచందర్,ప్రతిభ కవిత,సురేంధర్,శ్రీనివాస్,యువ టూరిజం క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సర్వసభ్య సమావేశం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన పాలకవర్గ కమిటీ తొలి సర్వసభ్య సమావేశం చైర్మన్ భీమ సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సంద ర్భంగా చైర్మన్ సంతోష్ డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించారు.పాలకవర్గం నియామకం చేసిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మార్కెట్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,పాలకవర్గ సభ్యులు,గొల్లపల్లి మండల ప్రత్యేక అధికారి సాయిబాబా,మార్కెట్ కార్యదర్శి ఫయిజోద్దిన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమకారుడు,బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో పులి మధుసూదన్,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏవో తఫేజ్‌ఉల్ హుస్సేన్, కుమారస్వామి,అచ్యుత రెడ్డి,చరణ్,మూర్తి,గౌస్ షరీఫ్,అర్చన,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ స్టేడియంలో జిల్లా హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో శనివారం జిల్లా హ్యాండ్బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు డిఈవో జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఎలిజిబిలిటి ఫారాలతో ఉదయం 10 గంటలకు స్థానిక స్వామి వివేకానంద మినీ స్టేడియం జగిత్యాల నందు రిపోర్ట్ చేయగలరని తెలిపారు.

## గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రవాసీ ప్రజావాణి హర్షణీయం

భీమారం,ప్రభాతవార్త :

శుక్రవారం రోజున హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతి రావుపూలే ప్రజాభవన్‌లో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ప్రవాసి ప్రజావాణి అనే ప్రత్యేక కౌంటర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా టిపిసిసి గల్ఫ్ కన్వీనర్‌రెడ్డి సింగిరెడ్డి నరేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్‌కార్మికుల సంక్షేమం సంరక్షణ విషయంలో పెద్దపీట వేసిందని అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న గల్ఫ్ జెఎసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ మాట్లాడుతూ గల్ఫ్ జీవో నంబర్ 205 కష్టాల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణ గల్ఫ్ బిడ్డలకు ఎడారిలో నీటి చెలిమే దొరికినట్లు ఐయిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూనే గల్ఫ్ మృతులకు ఇచ్చే 5 లక్షల అక్టిగ్రేషియాను కటాఫ్ తేదిని ఎత్తివేసి ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ ఏర్పడిన అప్పటి నుండి గల్ఫ్ మృతులందరికీ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జగిత్యాల వార్త

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో అధ్యక్షుడు చౌటపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న బాపూజీ తెలంగాణ ప్రజల ఆశయ సాధనే ధ్యేయంగా తెలంగాణ స్వరాష్ట్రం సాధించడానికి తొలి మలి దశ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ప్రజల ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు.ఆయన ఆశయ సాధనకు తాము కృషి చేస్తామన్నారు.మండలంలో ఆయన విగ్రహ స్థాపన కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన,ఆర్థిక కార్యదర్శులు అందె లక్ష్మణ్,అంకం లింబాద్రి,మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య,గాజెంగి సత్తయ్య,సామాల వీరస్వామి,జడల సాంబయ్య,గాజెంగి హన్మండ్లు,గుడూరి రాజేష్,గుండేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం తోపాటు స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా జయంతి వేడుకల్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాన్ని ఆయా కార్యాలయాల్లో ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులు,అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి సైతం రాజీనామా చేసారంటూ తన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎంపిడివో రవీంధర్,మున్సిపల్ కమీషనర్ బాలె గంగాధర్,వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు నక్క రాజేంధర్,ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు ఆరోగ్య పరీక్షలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పిల్లలకు గర్భిణీలకు అంగన్వాడీ సూపర్వైజర్ నీలిమ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ శివకుమారితో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.సంమం అంటార్వెయిట్ పిల్లలకు పెట్టే పోషకాహారంపై తల్లులకు అవగాహన కల్పించడంతో పాటు అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం ప్లస్ ఉపయోగించుకోవాలని ఇతర పోషకాహారం ఉన్న ఆహారం పిల్లలకు పెట్టాలని ప్రతి 15 రోజులకు ఒకసారి పిల్లల బరువులు ఎత్తులు చూడడం చేయాలని,పిల్లల ఎదుగుదల అప్పుడే ఉంటది కాబట్టి సరైన పోషకాహారం ఇంట్లో కూడా పిల్లలకు పెట్టాలని పలు సూచనలు చేశారు.సారంగాపూర్ పిహెచ్‌సిలో జరుపగా ఈ కార్యక్రమానికి సిహెచ్‌ఓ,హెల్త్ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్స్,తదితరులు చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# రైతు ఐక్య వేదిక నాయకుల ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్‌కు పిలుపు

మెట్‌పల్లి సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో అక్టోబర్ 4న జిల్లా కలెక్టర్ ముట్టడికి పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం రైతు నాయకులు పర్యటించి రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ అక్టోబర్ 4న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో రైతులు పెద్దఎత్తున తరలి రావాలని, ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి 15000 రైతు భరోసా, అలాగే వరికి క్వింటాల్‌కి 500 బోనస్ ప్రకటించాలని కోరుతూ చేపట్టిన కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, నోముల నరసింహారెడ్డి, మిట్టపల్లి తిరుపతిరెడ్డి, పిడుగు సందయ్య, బందెల మల్లయ్య, సోమిరెడ్డి బుచ్చిరెడ్డి, కుంట చిన్నారెడ్డి, బద్దం నారాయణ, యాల్ల తిరుపతి రెడ్డి, గడ్డం రాజారెడ్డి, మారు జనార్దన్‌రెడ్డి, మారు రాజ్ కుమార్, పుంద్ర అనిల్, రైతులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించని వారికి జరిమానా

మెట్‌పల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



పట్టణంలో నాణ్యత ప్రమాణాలు పాటించని రోడ్డు పక్కన ఉన్న పానీపూరి బండ్లపై శుక్రవారం మున్సిపల్ సిబ్బంది దాడులు నిర్వహించి పలువురికి జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ తినుబండారాలు విక్రయించే వారు నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు. పానీపూరి మాస్టర్ హ్యాండ్ చేతులకు గ్లౌజులు లేనందున, ప్లాస్టిక్ కవర్‌లు వాడుతున్నందున జరిమానా విధించడం జరిగిందని పేర్కొన్నారు. పానీ పూరి నిర్వహించే యజమానులు చేతులకు గ్లౌజులు ధరించి ఉండాలి. ప్లాస్టిక్ కవర్ వాడవద్దు మినరల్ వాటర్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, నాయక్, అశోక్ పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయండి


గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 29న గోదావరిఖని ఎన్టీపీసీలోని లక్ష్మినరసింహ గార్డెన్‌లో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనంను జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు గడ్డం నారాయణ, ప్రధాన కార్యదర్శి కడమండ శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖనిలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. విచ్చిన్నమయ్యారనే అపోహలో ఉన్న కొన్ని వర్గాల పెద్దలకు కనువిప్పు కలిగించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల అధ్యక్షుడు బద్దం డేనియల్ ఆధ్వర్యంలో మాల జాతి బిడ్డలందరూ హాజరువుతున్నారని, అందరూ ఏకతాటిపైకి వచ్చి ఎబిసిడి వర్గీకరణ కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# మొక్కలతో ఆరోగ్యానికి మేలు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



మొక్కలు పెం చడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని, స్వచ్ఛమైన ఆక్సిజన్ మొక్కలతో లభి స్తుందని మున్సిపల్ కమీ షనర్ మోహన్ పేర్కొన్నారు. పట్టణంలో స్వచ్ఛత హీ సేవ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు, ఏక్‌పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్న చెరువు (వట్టివాగు) వద్ద మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవా ద్వారా ప్రజలను భాగస్వాములు చేసి చిన్న చెరువు (వట్టివాగు) వద్ద పిచ్చి మొక్కలను చెత్తాచెదారంను తొలగించి శుభ్రపరచి మొక్కలు నాటడం జరిగిందని నేషనల్ హైవే మధ్యలో నాటిన మొక్కలను కటింగ్ చేస్తూ సర్వసుందరంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న త్రాగునీరు సరఫరా చేసే సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో సామ రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుండి అక్టోబర్ 4వ తేది వరకు మండల పరిషత్ ఆఫీసులో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపిడివో తెలిపారు.

# ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఆకుల వెంకటేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌ను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. శుక్రవారం వెంకటేష్ మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను ఆయన కార్యాలయంలో శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డా॥ బెజ్జరపు శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి కాంగ్రెస్ నాయకులు ఇల్లేందుల రాజు, రాంప్రసాద్, కంబ సురేష్, బెజ్జరపు భూమాచారీ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ విగ్రహ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

భగత్‌సింగ్ 117 జయంతోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మోచిబజార్‌లో భగత్‌సింగ్ విగ్రహం ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు భగత్‌సింగ్ యువసేన సభ్యులు శుక్రవారం తెలిపారు. కార్యక్రమానంతరం అన్నదానం కలదని భగత్‌సింగ్ యువసేన నిర్వాహకులు, కాసరవు అరవింద్, ఎర్ర అఖిలేష్, భోగ సాకేత్, పుణుగోటి భానుతేజ, అనుమల్ల, మారుతి, లక్ష్మణ్, శ్రావణ్, బాలకృష్ణ తెలిపారు.

# వంతెన పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్ గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మించిన వంతెన నాసిరకంగా అసంపూర్తిగా ఉందని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం వంతెనని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి తక్షణం వంతెన నిర్మాణం పూర్తి చేసి రాకపోకలకు అనువుగా మార్చాలని అధికారులను జువ్వాడి కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతడ్పుల నరసయ్య రాజోజు సదానంద చారి ఏలేటి మహిపాల్ రెడ్డి నేమూరి భూముయ్య వెంకటరెడ్డి బూస రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

# దసరా నవరాత్రుల ఉత్సవాల కమిటీ సమావేశం

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలో గల అతి పురాతనమైన చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల ఉత్సవాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలు దసరా కార్యక్రమాలు అందరూ భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని భక్తులకు పిలుపునిచ్చాడు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చంద్రశేఖరరావు, మున్సిపల్ అధికారులు సిబ్బంది, కుల సంఘాలు మరియు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పూజారి కృష్ణమాచారి, మహాజన్ నర్సింలు, గోరుమంతుల సురేందర్ పొట్ట ప్రేమ్, గోరుమంతుల మారుతి, జక్కం బాబు, బుచ్చిరెడ్డి మెట్పల్లికుల సంఘ సభ్యులు మున్సిపల్ పాలకవర్గసభ్యులు పాల్గొన్నారు

# పోషకాహారంపై అవగాహన

మెట్‌పల్లి సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణి బాలింతలకు మరియు కిషోర బాలికలకు సమతుల ఆహారం కిచెన్ గార్డెన్ ప్రాముఖ్యత, రక్తహీనత, ఎక్కువ పోషకాలు లభించే పండ్లు, పాలు, గుడ్లు ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ షమీం సుల్తానా, కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్ భూదేవి తదితరులు పాల్గొన్నారు.




# బతుకమ్మ చీరలతో పదిమందికి ఉపాధి

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పద్మశాలి సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి సేవ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరాల పది మంది సేట్లను బతికించిన ఘనత కేటిఆర్ దేనని అన్నారు. కమిషన్ల కోసం బతుకమ్మ చీరలను సిరిసిల్లకు తీసుకరావడం జరిగిందని ఆరోపించారు. వైస్ ఎస్ రాజశేఖర్ రెడ్డి నేతన్నలకు అదుకున్నాడని అన్నారు. వస్త్ర పరిశ్రమను నాశనం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వస్త్ర పరిశ్రమకు బాగు చేయడానికి పక్క ప్రణాళిక రుపొందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేసిన సహించబోమని అన్నారు. గత ప్రభుత్వంలో అధికారులను నిర్బందంలో ఉండేవారిని ఇప్పుడు స్వేచ్ఛగా అధికారులు తమ విధులు




నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వైద్య శివప్రసాద్, యెల్ల లక్ష్మీనారయణ, మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్, కమలాకర్రావు, రవి, రాజు, గౌతం, శ్రీనివాస్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# వనరుల దోపిడీని అరికట్టేదెప్పుడు..?

**-శంకేషి రవిందర్**

రామగిరి-ప్రభాతవార్త



ఈ ప్రాంతానికి సంబంధించిన వనరులన్నీ దోపిడీకి గురవుతున్నాయని,వనరుల దోపిడీని ఎప్పుడు అరికడతారని బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు శెంకేషి రవిందర్ ప్రశ్నించారు. శుక్రవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సాండ్ ట్యాక్సీని రద్దు చేయించి ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు స్థానికుల అవసరాలకు ఇసుకను ఉచితంగా తీసుకెళ్ళడానికి అనుమతి ఇప్పించారని ఆయన తెలిపారు. అదేవిధంగా మంథనిలో కూడా ఇసుకను ఫ్రీగా ఇప్పించడం ఎందుకు సాధ్యం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. మంథనిలో సాండ్ టాక్సీ ద్వారా ట్రాక్టర్ యజమానులకు ఒక ట్రిప్ ను మించి రాకపోవడంతో వారు డ్రైవర్ జీతం కూడా కట్టలేని పరిస్థితిలో ఉండగా మరోవైపు సాండ్ టాక్సీ ద్వారా ఇసుకను తెచ్చుకునే సామాన్య ఇంటి నిర్మాణదారులకు అధిక ధర పడుతూ దోపిడీకి గురవుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా పెద్దపల్లి తరహా లాగే ఇక్కడ కూడా ఫ్రీ ఇసుక ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మేదరవేని కుమార్ యాదవ్, ధర్మల రాజ సంపత్, నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రావల్సిన బిల్లులు చెల్లించాలని కలెక్టర్కు ఫిర్యాదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, మూత్రశాలలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని కోరుతూ కోళ్లమద్ది గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు శుక్రవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం జనవరి నందు పూర్తయిన కాంప్లెక్స్ భవనానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభోత్సవం జరిపిన ఇప్పటి వరకు తనకు రావల్సి న బిల్లులు చెల్లించలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామ పంచాయతీ ఖాతాలో రూ. 10,54,000 జమయిన మండల ప్రత్యేకాధికారి ఎంపీడీఓ రాజేందర్ తనకు చెల్లించాల్సి న బిల్లులు చెల్లించడంలేదని ఫిర్యాదులో వివరించారు. గ్రామంలో చేసిన పనులకు సంబంధించి రూ. 13లక్షలు రావల్సిందని పలుమార్లు కార్యాలయం చుట్టు తిరిగిన బిల్లులు మాత్రం చెల్లించడంలేదని తెలిపారు. తనకు రావల్సిన బిల్లులు చెల్లించకుండా, మిగతావారి వద్ద డబ్బులు తీసుకొని వారికి బిల్లులు చెల్లిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. సెలవు పెట్టకుండా ఎంపీడీఓ విధులకు గైర్హజరయిన విషయం జిల్లా పరిషత్ సీఈఓకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఫిర్యాదుపై విచారణ జరుపలేదని వెల్లడించారు. బిల్లుల చెల్లింపుకై ఎంపీడీఓ వద్దకు వెళ్తే తనపై ఫిర్యాదు చేస్తావా నీ తడాఖా చూపిస్తానని మాట్లాడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఎంపీడీఓపై తీరుపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకొని తనకు రావల్సిన బిల్లులు చెల్లించాల్సిందిగా కలెక్టర్కు చేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

# వేస్ట్ టు వెల్త్ ప్రదర్శనలో గోరంటాల విద్యార్థుల ప్రతిభ

**-విద్యార్థుల ప్రదర్శనకు రూ. 3వేల బహుమతి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:





నేషనల్ గ్రీన్ కోర్సు పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీ ప్రదర్శనలో గంభీరావు పేట మండలం గోరంటాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ బహుమతి గెలుపొందారు. తెలంగాణ ఎన్ జీసీ పాఠశాల విద్యార్థులకై జిల్లా స్థాయి వేస్ట్ టు వెల్త్ ప్రదర్శన కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. జిల్లా స్థాయిలో అన్ని పాఠశాల విద్యార్థులు పోటీ ప్రదర్శనలో పాల్గొనగా, గోరంటాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శనకు ఉత్తమ బహుమతిగా ఎంపికయింది. ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గాను మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఇండియన్ గవర్నమెంట్ ద్వారా రూ. 3వేల బహుమతిని జిల్లా అధికారుల చేత విద్యార్థులకు అందజేశారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహార్రెడ్డి, ఉపాధ్యాయులు బాల్రెడ్డి, సంధ్య, మాధవి, రజిత, భాగ్యలక్ష్మి, అరుణ, ఇందిరలు అభినందించారు.

# హాఫ్ మారథాన్ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ

రుద్రంగి, ప్రభాతవార్త.

రుద్రంగి మండలం బడి తండా గ్రామంలో నిర్వహించనున్న హాఫ్ మారథాన్లో యువత, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ అశోక్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నాయకులతో కలిసి హాఫ్ మారథాన్ పోస్టర్ను ఎస్ఐ అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని బడి తండా గ్రామంలో అక్టోబర్ 10వ తేదీన హాఫ్ మారథాన్లో భాగంగా 100 మీటర్లు, 1000 మీటర్లు, 3కె రన్, 5కె రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా మంచి ఆరోగ్యం, మంచి జీవితం, డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని యువత, ప్రజలు పాల్గొని హాఫ్ మారథాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు చెలుకల తిరుపతి, నిర్వాహకులు మహేందర్తోపాటు తదితరులున్నారు.



# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజి అని జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ బాపూజి సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అశయాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమం కొసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి మురళి, కృష్ణ, ఆర్ఐలు మధుకర్, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా రేషన్ షాపుల ఎంపిక

**-అవకతవకల్లో అరితేరింది బిఆర్ఎస్ పార్టీ**

**-మార్కెట్ కమిటి చైర్పర్సన్ వేలుమల స్వరుప**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల జిల్లాలో రేషన్ షాపుల ఎంపికను కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని మార్కెట్ కమిటి చైర్పర్సన్ వేలుమల స్వరుప అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో మార్కెట్ కమిటి చైర్పర్సన్ మాట్లాడుతు గతంలో పోడుపు సంఘాల కేటాయించిన రేషన్ షాపులను బిఆర్ఎస్ పార్టీ నేతలకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు. చట్ట ప్రకారం జిల్లాలో రేషన్ షాపుల నోటిఫికేషన్ ,పరీక్ష నిర్వహించి అర్హత వారికి కేటాయించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుతం ప్రజాపాలన ప్రభుత్వం అని అన్నారు. ప్రజాపాలనలో ప్రజలందరికి న్యాయం అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో బినామీల ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కామిని వనిత, చంద్రకళ, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# వరి పంట పరిశీలన

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పరిధిలో వరి పంటను మంథని



వ్యవసాయ సంచాలకులు అంజనీ శుక్రవారం పరిశీలించారు. పరిశీలనలో భాగంగా వరికి ఆకు ఎండు తెగులు గమనించడం జరిగిందని, దీనికి ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటో మైసిన్ లేదా స్ట్రెప్టో మైసిన్, కాపర్ హైడ్రాక్సైడ్ తో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పాము పొడ తెగులు కు ఎకరానికి 400 ఎంఎల్ హెక్సా కెనజోల్ పిచికారి చేయాలని తెలిపారు. సందర్శనలో మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్, ఏఈఓ అరవింద్, రైతులు పాల్గొన్నారు.

# కోండ లక్ష్మణ్ బాపూజి సేవలు చిరస్మరణీయం





- ప్రశ్నించే గోంతుక కోండ లక్ష్మణ్ బాపూజి - ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** కోండ లక్ష్మణ్ బాపూజి సేవలు చిరస్మరణీయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కొనియాడారు. కోండ లక్ష్మణ్ బాపూజి 109వ జయంతి సందర్భంగా బాపూజి జంక్షన్‌లోని బాపూజి విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కోండ లక్ష్మణ్ బాపూజి నాలుగు ఉద్యమాలలో పాల్గొనిన మహానీయుడు అని అన్నారు. తెలంగాణ తోలి, మలి దశ ఉద్యమాలలో పాల్గొన నాయకుడు అని అన్నారు. తెలంగాణ కోసం ఎన్నో కృషి చేసిన నాయకుడు అని అన్నారు. మహానీయుల జయంతి వర్ధంతి వేడుకలలో పూలమాల వేసి వారి యొక్క త్యాగాలను గుర్తు చేసుకోవాలని అన్నారు. మహానీయుల చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలిసేల జయంతి వేడుకలు జరుపుకోవాలని అన్నారు. చిన్న తనం నుండి ఎన్నో కష్టలను అనుభవించిన నాయకుడు అని అన్నారు. బడుగు బలహీనల వర్గాల అభ్యునతికి కృషి చేసిన మహానీయుడు అని అన్నారు. వెనుకబడిన బడుగు బలహిన వర్గాల అణిచివేతకు గురయిన ఇబ్బందులకు తలెత్తిన ప్రశ్నించే గోంతుక కావాలని బాపూజి అన్నారు. మహానీయులను అమరులను మరింత గౌరవించే విధంగా సంస్కరణలు సిఎం తీసుకున్నాడని తెలిపారు. చేనేత అమ్మకాన్ని ప్రోత్సహించిన నాయుకుడు కోండ లక్ష్మణ్ అని అన్నారు. బిసి కులగణన కోండ లక్ష్మన్ బాపూజి అదర్శంగా తీసుకోని గణన చేయడం జరుగుతుందని అన్నారు. బాపూజి అశయాలకు అలోచనలను ముందుకు తీసుక పోవడానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ స్వరుప రెడ్డి, కాముని వనిత, సంగీతం శ్రీనివాస్, గుడూరి ప్రవిణ్ గడ్డం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి

**స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ**

**అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని ఆయన ఎంతో ఆకాంక్షించారని అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి లక్ష్మణ్ బాపూజీ గారి సేవలు నిరుపానమైనవని, స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని ఆయన ఎంతో ఆకాక్షించారని, తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలిన మహోన్నతమైన వ్యక్తి అని, తెలంగాణ త్యాగశీలుల్లో మొదటి వ్యక్తిగా వారు ఎప్పుడు నిలిచి ఉంటారని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపడమే బాపూజీకి మనం అందించే నిజమైన నివాళి అని తెలిపారు. అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్న శిఖరాలకు చేరుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎనుగుల మల్లయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపల్ మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వసతులు, సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థిని, విద్యార్థులు చక్కగా చదువుకోవాలని తెలిపారు. చెడు వ్యసనాలకు, మొబైల్స్‌కు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. సమయపాలన, కార్యదీక్షత వంటి మంచి లక్షణాలు అలవర్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశించారు. అనంతరం విద్యార్థుల డిజె పాటలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అతిథులు నాగభూషణం, రమేష్‌బాబు, రామకృష్ణ, వెంకటకృష్ణతో కళాశాల అధ్యాపకులు రమేష్, రాంప్రసాద్, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, బాలరాజు, ప్రసాద్, లక్ష్మణ్, రత్నాకర్, తిరుపతి పాల్గొన్నారు. అధ్యాపకులు, కళాశాల సిబ్బంది హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హుజురాబాద్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల నిర్వహణ, శాంతి స్థాపన మార్గాలు, చరిత్రలో పర్యాటక క్షేత్రాల ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధిలో పర్యాటక రంగం పాత్ర అనే అంశాల పై చరిత్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ సుమలత విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి మాట్లాడుతూ.... విద్యార్థులు తమ చుట్టుపక్కల ఉన్నటువంటి పర్యాటక ప్రాంతాలను గుర్తించి అధ్యయనం చేసి వాటిని బాహ్య ప్రపంచానికి సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఐక్య రాజ్యసమితి వారు ఈ సంవత్సరం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పర్యాటకం - శాంతి మార్గం అనే భావనతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కాబట్టి అన్ని ప్రాంతాలలో పర్యటించడం ద్వారా అక్కడ జీవన శైలి, సంస్కృతి, ఆహారపు అలవాట్లను గౌరవించడం ద్వారా ప్రతి పర్యాటకుడు శాంతి స్థాపనకు వారధిగా మారవచ్చునని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకోని విద్యార్థులకు పర్యాటక రంగం పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ రేణుక, అధ్యాపకులు, డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ నరేందర్, డాక్టర్ మహిపాల్ రెడ్డి, మంగమ్మ, స్వప్న, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉంటా

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రజలకు ఏ ఆపద వచ్చిన తనను కలవచ్చని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవా చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో 75 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 25 మందికి సిఎం సహాయనిధి కి సంబంధించిన చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా చెప్పింది అమలు చేసి తీరుతామని, గతంలో ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకునే వారని, తాను ప్రజా సేవ చేసేందుకు ఎప్పుడు ఎవరికి సమస్య వచ్చినా వారికోసం సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దసరా తర్వాత నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునీందర్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రెడ్డి, ఆదిరెడ్డి, సతీష్ రెడ్డి, రామలింగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, లక్ష్మణ చారి, వంశీ, రవళి, రవి, తిరుపతి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## మంథని పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ**



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మంథని మునిసపల్ అబివృద్ధి కోసం మంత్రి శ్రీదర్‌బాబు సహకారంతో తాము నిరంతరం కృషిచేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సహాయసహకారాలతో మంథని మున్సిపల్ పరిధిలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరుగుతతుందన్నారు. స్వచ్ఛ మంథనిగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుపటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి కమీషనర్ మనోహార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**రావుల చెరువులో స్వచ్ఛత హి సేవ...** మంథని పట్టణంలోని శ్రీమహాలక్ష్మి దేవాలయం వెనుక బాగాన ఉన్న రావుల చెరువులో శుక్రవారం స వ్వచ్ఛతాహి సేవ 2024లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి ఆద్వర యంలో క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంథని పట్టణలోని చెరువులతో పాటు బొక్కలవాగు, గోదావరినదిని పరి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ కమీషనర్ మనోహర్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### బాలాజీ ఆసుపత్రిలో

## మెడికవర్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ వద్ద గల బాలాజీ ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించినట్లు ఆసుపత్రి డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వారు గుండె వైద్య శిబిరం నిర్వహించడంతోపాటు ఈకో వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. దాదాపు 120 మందికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి బాల కృష్ణ, క్యాంప్



# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగానికి ప్రతీక

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుడు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు అణగారిన వర్గాలకు భీష్మ పితామహుడు, బలహీన వర్గాల ఆశా జ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, త్యాగానికి నిజమైన ప్రతీకగా బాపూజీ నిలిచారని ఆయన చూపిన మార్గం ఆదర్శనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం కృషిచేసిన తొలి తరం ఉద్యమకారుడు అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి దాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బబిజెపి జిల్లా పక్షాన ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి హైదరాబాద్ సంస్థానపు పోరాట ఉధృత స్వభావాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన ఉద్యమ కెరటం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వతంత్ర



సమరయోధులు, గైర్ ముల్కి ఉద్యమంలో గర్జించిన ఏకైక తెలంగాణ వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, దండు కొమరయ్య, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, అడిచర్ల రాజు, గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

### మండల విద్యాధికారి మధుసూధనాచారి

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ మండల విద్యాధికారి మియాపురం మధుసూధనాచారి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్ది గ్రామ, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం, దుస్తులు, నోట్‌బుక్స్, టెక్స్ బుక్స్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల కోసం పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబోధనను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్, ఎం.శంకరయ్య, అంజయ్య, వనజ, శంకరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భూమి పూజ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రభుత్వం అయిదు లక్షల రూపాయలతో నిర్మించబోయే ఓపెన్ జిమ్ కోసం ఎంపిడీఓ ఎండీ ఖాజా మోయినుద్దీన్, తహశీల్దార్ ముద్దసాని రమేష్, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిలు కలిసి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులతో ప్రజాపాలన ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. ప్రజలు వ్యాయామం చేసుకునేందుకు, ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందులో భాగంగానే మండలంలోని అన్ని గ్రామాల్లో విడతల వారిగా ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అత్యంత త్వరలోనే ఈ ఓపెన్ జిమ్‌లు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ నిరంజన్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కె రమేష్, జిల్లా నాయకులు దాసరి ప్రవీన్‌కుమార్, కాంగ్రేస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, నాయకులు వంగ కనుకయ్య, మహమ్మద్ షాబొద్దీన్, దోమ



శ్రీనివాస్‌రెడ్డి, కవ్వంపల్లి సంజీవ్, మోర ప్రవీన్‌కుమార్, పన్యాల భూపతిరెడ్డి, బండోజు సదానందచారి, పిట్టల తిరుపతి, అనువోజు బాలకృష్ణ చారి, జిల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల మండల కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రోజున మొదలు అయిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం రోజున ముగిసింది.ఇందులో భాగంగా జగిత్యాల రూరల్,జగిత్యాల అర్బన్ మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల నుండి ఒక్కొక్క గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొనడం జరిగింది.వారు నాలుగు రోజుల పాటు నైపుణ్య శిక్షణ తీసుకోవడం జరిగింది.ఇందులో భాగంగా నాలుగు అంశాలు నాలుగు రోజుల పాటు సహాయకులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది.మొదటి రోజు పంబ్లింగ్ రెండవ రోజు వాటర్ క్వాలిటీ అవగాహన మూడవ రోజు హ్యాండ్ పంప్ రిపేర్ నాలుగవ రోజు ఎలక్ట్రికల్,ఫ్యానెల్ బోర్డు గురించి శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమం మిషన్ భగీరథ ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రమేష్,మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శేఖర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడివో నీర్ల రమాదేవి,



ఎంపివోలు కందుకూరి రవిబాబు,మహమ్మద్ సలీం,ఏఈ రాహుల్, రాజశేఖర్,వివిధ గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అనాదలైన చిన్నారులకు అండగా నిలిచిన జర్నలిస్టులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన కొంద్ర ప్రహర్ష(24)ఇటీవల మృతిచెందగా వార్త సేరణలో భాగంగా వారి ఇంటికి చెళ్లగా పలువురు జర్నలిస్టులు అనాదలైన చిన్నపిల్లలను చూసి చలించి తమవంతు సహాయంగా పిల్లలకు ఏదైన తోచిన సహాయం అందించాలని ఆలోచనచేసి మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకొని ఇలా పిల్లలను అనాథలుగా చేయవద్దని అన్నారు. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో పిల్లలు శ్రేయస్సు కోరి దాతలు ఎవరైన ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజయకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మహ్మద్ రహీమొద్దీన్, కొంపెల్లి సతీష్, లంక స్వామి, కోరేపు అనిల్, సిరిసిల్ల అనిల్, కొమ్మెర రాజిరెడ్డి పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండల విద్యాశాఖ అధికారిగా పావని



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల విద్యా శాఖ నూతన అధికారిగా వి పావని శుక్రవారం రోజున విధుల్లో చేరి మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘ నాయకులు పావని గారిని కలిసి అభినందనలు తెలిపి స్వాగతం పలికారు. ఇందులో టీటీయూ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధిక్ మసర్రత్ అలీ, కరీంనగర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి గంప చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కాంతాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బొడ్డు తిరుపతి, ఐఈఆర్‌పీ వంతడ్పుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళ నయా మోసం.. జాగ్రత్త

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో సైబర్ నేరగాళ్ళు నయా మోసం చేయటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తు, కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. గతంలో ఫలాన బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని, మీకు ఓటీపీ వస్తుంది చెప్పమని, మీకు లాటరీ తగిలింది కొంత అమౌంట్ జమ చేయాలని, మీ ఆధార్, మీ పాన్ కార్డు అప్‌డేట్ చేస్తున్నామని ఓటీపీ వస్తుంది చెప్పమని, ప్రజా పాలన ధరఖాస్తుకు సంబంధించి ఓటీపీ చెప్పమని ఇలా చాలా రకాలుగా, చాలా పద్దతుల్లో మోసాలు చేయటానికి నిత్యం ఆన్‌లైన్ ద్వారా అమాయకులైన ప్రజలను మోసం చేస్తు, అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇదే తరహాలో శుక్రవారం రోజున నయా మోసానికి తెర లేపారు. వివరాల్లోకి వెళితే మొదట మనకు పోలీస్ వ్యక్తి ఫోటో కలిగి ఉన్న వాట్సప్ ప్రొఫైల్ పిక్‌తో ఫోన్ వస్తుంది. మనం ఫోన్ రిసీవ్ చేసి హలో అనగానే అవతల సైబర్ నేరగాడు మీ అమ్మాయిని కిడ్నాప్ చేశామని బెదిరిస్తూ, వెంటనే డబ్బులు కావాలని డిమాండు చేస్తారు. ఇలాంటి మోసమే చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని ఇద్దరు వ్యక్తులకు ఇదే నంబర్ నుండి శుక్రవారం రోజున బెదిరింపు కాల్ వచ్చినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. కానీ సైబర్ నేరగాళ్ళ బెదిరింపు ఫోన్ కాల్‌కు భయపడలేదని, వారి ఎత్తుగడని తిప్పి కొట్టామని మీరు కూడా జాగ్రత్తగా ఉండాలని చిగురు మామిడి మండల ప్రజలను వారు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు ఎదురైతే అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని ఎస్సై బండి రాజేష్ కోరుతున్నారు.



# తెలంగాణ త్యాగాల మహనీయుడు కొండా లక్ష్మణ్

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకై తొలి, మలి దశ ఉద్యమ మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి సందర్భంగా మల్యాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, పంచాయతీ ఈవో శ్రీకాంత్, పద్మశాలి సంఘ నాయకులు బోగ రాజలింగం, గాజుల రాములు, తాటిపాముల శ్రీహరి, దూస దేవరాజం, దూస వెంకన్న, వడ్డేపల్లి శశాంక్, బాలె హనుమాండ్లు, కాంగ్రెస్ నాయకులు ఆనంద రెడ్డి, ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, రామలింగారెడ్డి, ముత్యం శంకర్, మ్యాక లక్ష్మణ్, నక్క అనిల్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం అవుతాయని డాక్టర్ కార్తీక్, డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలోని ఖాది బండార్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట రూరల్ గ్రామాలలోని పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం డాక్టర్ కార్తీక్, డాక్టర్ విజయ్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 53 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ హెల్త్ కార్డ్స్ లో నమోదు చేయడం జరిగింది. ఆరోగ్య సమస్యలు ఉన్న ముగ్గురు కార్మికులను ఆరోగ్య పరీక్షల నిమిత్తం జిల్లా హస్పటల్ కి రెఫరల్ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న కార్మికులకు బ్లడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కి పంపించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ డైరెక్టర్ కిషన్, ఎంపిడివో భీమేష్, ఎంపివో వెంకటేశ్వర్లు, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, స్పెషల్ ఆఫీసర్ నవీన్, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి, ప్రతాప్, ఖాదీ డైరెక్టర్ శ్రీనివాస్, డిఎల్‌పిఎం శ్రీనివాస్, డాక్టర్లు కార్తీక్, విజయ్ కుమార్, సిడిపివో సుగుణ, సూపర్‌వైజర్లు సదానందం, కుసుమ కుమారి, పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణా, సాయికుమార్, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం లు రమ, హైమవతి, తిరుమల, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగు, మార్కెట్ విధానాల పై రైతులకు అవగాహన సదస్సు

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా ఉద్యానవన అధికారి ఆర్ శ్రీనివాస్ రావు అన్నారు. జమ్మికుంట క్లస్టర్ రైతు వేదికలో ఆయిల్ ఫాం సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... ఆయిల్ ఫామ్ రైతులకు భావితరాల పంటగా పేర్కొన్నారు. సాంప్రదాయ నూనె గింజల కంటే 4 నుంచి 5 రేట్ల అధిక దిగుబడి ఉంటుందన్నారు. పంట సాగు కు అనుకూలమైన పరిస్థితులు, దిగుబడి వచ్చు విధానం, అమ్ముకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం, మొక్కకు ఇవ్వవలసిన పోషకాలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు, గెలలు కోసే విధానం అంతర పంటలతో వచ్చే ఆదాయం గురించి క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వం నుండి కల్పించిన సబ్సిడీ ని ఉపయోగించుకోని రైతులు ఈ పంటను నాటుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి బి. మంజువాణి, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, ఏఈవో లు రాజేష్, రాం ప్రసాద్, అచ్యుత్, లోహియా ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఇల్లందకుంట మండలం బూజునూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగపూరి సరోజన మృతి చెందగా తెరాస పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు నాగపురి మల్లయ్య, శ్రీనివాస్, సురేష్ ని పరామర్శించి వారికి అండగా ఉంటాం అని మాజీ ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుజురాబాద్ ఎమ్మెల్యే సూచన మేరకు రూ. ఐదు వేలను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఎగ్గడి జగన్, మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, బూర్గుల ఐలయ్య, చంద్రయ్య, సరోజన, కిరణ్ కుమార్, ఓదెలు, అనిల్, రఘు, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ పార్క్‌లో శ్రమదానం

జమ్మికుంట, ప్రభాత వార్త:

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కొత్త మున్సిపల్ ఆఫీస్ పార్క్‌లో శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ.... పార్కులో తిను బండారాలను, చెత్తను విచ్చలవిడిగా వేయకుండా చెత్త డబ్బాలో వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా రక్షించుకోవచ్చునని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్, డైరెక్టర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ.... కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎండి బాబు, నేరేటి ప్రదీప్, గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్, రోమాల అజయ్, గంగిపల్లి లచ్చయ్య, బాలగోని వెంకటేష్, జక్కని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దూస మధు తల్లి దూస గౌరవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకోని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన దాసరి బాబు మస్కట్ లో గుండెపోటుతో మరణించగా అతని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధీ కోసం గల్ఫ్ దేశం వెళ్ళి అకాల మరణం చెందడం తీవ్రంగా కలిచివేసిందని, అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అజ్జు, మండల బిఆర్ఎస్ నాయకులు గుండి శంకర్, బిసి సెల్ నాయకులు గురిజాల కోటి, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, బోయిని రాజు, ప్రభాకర్, నల్లగొండ అనిల్ కుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి క్వింటాల్ కు గరిష్ట ధర రూ. 7400

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం కాటన్ విడి పత్తి 186 క్వింటాళ్ళు 36 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ. 7400, మోడల్ ధర 7350, కనిష్ట ధర 7000 పలికిందని, కాటన్ బ్యాగ్స్‌లలో 44 క్వింటాళ్ళు 30 మంది రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర 6700, మోడల్ ధర 6600, కనిష్ట ధర 6000 పలికిందని మార్కెట్ సెక్రటరీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శని, ఆదివారాలలో మార్కెట్‌కు సాధారణ సెలవులు కాగా తిరిగి ఈనెల 30న సోమవారం మార్కెట్ పున: ప్రారంభం అవుతుందని మార్కెట్ సెక్రటరీ తెలిపారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు సిఎంను కలుస్తా

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- సుల్తానాబాద్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రి, పద్మశాలి బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పూసాల రోడ్డులో ఆయన జయంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో పద్మశాలి సామాజిక భవనాలు నిర్మించడానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ పట్టణంతోపాటు పద్మశాలీల జనాభా ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండి, భవనాల కోసం భూములు కలిగి ఉన్న సంఘాలకు సామాజిక భవనాలు నిర్మించడానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని రాజీనామా చేసి త్యాగం చేసిన మొట్టమొదటి నాయకుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. మొదట రాజీనామాలు చేశామని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అబద్దాలు ప్రచారం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. పద్మశాలీల కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. చేనేత సహకార సంఘాల్లోసభ్యులైన వారికే కాకుండా ఈ వృత్తిలో ఇతరత్రా పనులు చేస్తున్న అందరికీ పెన్షన్లు ఇవ్వాలని పలువురు ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, జిల్లా ముఖ్య సలహాదారుడు చీకట్ల మొండయ్య, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మేరుగు యాదగిరి, మండల సంఘం అధ్యక్షుడు గుండా మురళి, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, తుమ్మ రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, కుమార్, కిషోర్, పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు అంబదాస్, కామనివెంకట రమణ, ఎలిగేటి రమేష్, గాదాసు రవి, పెగడ పరశురాములు, కొండ సత్తయ్య, దూడం ఆంజనేయులు, దూడం లింగమూర్తి, సామల రాకేష్ తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికి ఏకం కావాలి

- ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సమస్యల పరిష్కారానికి ఇపి ఆపరేటర్లు ఏకం కావాలని, సమస్యలపై యాజమాన్యానికి అల్టిమేటం ఇవ్వాలని ఎఐటియుసి డిప్యూటీ జనరల సెక్రటరీ వైవి రావు అన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ సెక్రటరీ ఎజ్జ రాజయ్య అధ్యక్షత ఇపి ఆపరేటర్ల సమావేశంలో శుక్ర వారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ అన్‌ఫిట్ అయితే వర్క్‌షాప్‌లలో అదే డిజిగ్నేషన్‌లో కొనసాగించడం, ఎస్ 1 ఎత్తివేసి పాత పద్ధతిగా స్లేడేలు, పిహెచ్‌డిలు ఇవ్వాలని, ఉత్పత్తిలో ప్రధాన భూమికి పోషిస్తు ఆపరేటర్లకు మెరుగైన ఇన్‌సెంటివ్ కల్పించడం తదితర వాటి కోసం ఏకమై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, నాయకులు జూపాక రాంచందర్, అన్నా రావు, శ్యాంసన్, సాంబ శివ రావు, ఎ.రవికుమార్, మహేందర్, కె.రవీందర్, ఈ.సదయ్య, ధనుంజయ్, మురళీ, శ్యాంసన్, కుమారస్వామి తదితరులున్నారు.

## సింగరేణికి రావాల్సిన రూ.30వేల కోట్ల బకాయిలు చెల్లించాలి

- ఎస్‌సిఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మికుల కష్టార్జితం దోచుకోవడం కాదు... సింగరేణికి రావాల్సిన 30వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5, ఏరియా వర్క్‌షాప్‌లో ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌ల్లో ఆయన మాట్లాడారు. నికర లాభాల్లో నుంచి పక్కకు పెట్టడం కాదు సంస్థ అభివృద్ధి కోసం 30వేల కోట్ల బకాయిలు చెల్లిస్తే అనేక ప్రాజెక్టులు సింగరేణియే పెడుతుందని, బాయ్ బతుకులు, బండ కింద బతుకుల గురించి ఏనాడూ సంక్షేమం కోసం మాట్లాడని ప్రభుత్వాలు, తమ రక్తంను చెమటగా మార్చి అధిక ఉత్పత్తి చేసి 4701 కోట్లు నికర లాభాలు సాధిస్తే, దానిని మసిబూసి మారేడు కాయ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కంపెనీ అవసరాల రీత్యా పెట్టుబడుల కోసమని రూ.2289 కోట్లు పక్కకు పెట్టి మిగతా వాటిపై మాత్రమే 33శాతం కార్మికులకు లాభాల వాటా ప్రకటించడం కార్మికులను మోసం చేయడమేనని అన్నారు. ఈ సమావేశాల్లో నాయకులు మెండే శ్రీనివాస్, తోట నరహరి రావు, విజయ్ కుమార్, పి.శ్రీనివాస్ రావు, ఎస్‌కె.గౌస్, పెరుమాండ్ల శ్రీనివాస్, ఈదా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రహీంఖాన్ తదితరులున్నారు.

## అంతర్గాం ఎంఈఓకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి ఇన్‌ఛార్జి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



అంతర్గాం మండల ఎంఇఓగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.ఎకాంబరను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్గాం జిల్లా పరిషత్ పాఠశాలలో మండల రిసోర్స్ సెంటర్ కార్యాలయంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో నాగరత్నం, రేణుక, అరుణ, శంకరయ్య, భాస్కర్ రెడ్డి, పద్మావతి, కొమురయ్య, శోభారాణి, ఫాహిమా, వసంత, శాంత, సుబ్రహ్మణ్యం, రమేష్, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

స్వతంత్ర ఉద్యమ నేత, తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను సింగరేణి ఆర్జీ 2 జీఎం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా వచ్చిన తెలంగాణాలో సింగరేణి ఉద్యోగులకు, ఒప్పంద ఉద్యోగులకు వచ్చిన లాభాలలో వాటా ఇచ్చి ప్రోత్స హిస్తున్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అని అన్నారు. సింగరేణి అభివృద్ధి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సిఎంఓఎఐ ప్రతినిధి జనార్దన్, అఫిషియేటింగ్ ఎస్ఓటుజిఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిజిఎంలు ధనుంజయ, వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బూక్యా దేశాయ్, ఎంవిటిసి మెనేజర్ మురళీకృష్ణ, డివైఎస్ఇ రాజన్న, ఐటి మెనేజర్ నారాయణ, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## మిషన్ శక్తిపై విద్యార్థినీలకు అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని శాంతి నగర్ గీతాంజలి హైస్కూల్‌లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తిపై అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న, ఫైనాన్స్ లిట్రసీ సేరు సంధ్యారాణి ఈ సందర్భంగా విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. పిల్లల భద్రతకై పని చేసే హెల్ప్‌లైన్ నెంబర్ 1098, ఇతర హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి వివరించారు. బాల్య వివాహ నిషేధ చట్టం, లింగ వివక్ష, ఋతుక్రమము, వ్యక్తిగత పరిశుభ్రత, క్లోత్ ప్యాడ్ వినియోగం, ఉపయోగాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, పిఈటి పావని తదితరులున్నారు.

## సింగరేణి మారుపేర్ల బాధితుల సమస్యను పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి మారుపేర్ల బాధితుల సమస్యను పరిష్కరించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి మారుపేర్ల బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఎన్‌పిసి జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక సూర్య నగర్ ప్రధాన తపాల కార్యాలయం వద్ద నుంచి పోస్టు కార్డులను శుక్రవారం పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లిలో జరిగిన సభలో సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత మంత్రులు, కార్మిక నాయకులు, కార్మికుల సమక్షంలో మారుపేర్ల సమస్యను మానవీయ కోణంలో వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని పరిష్కరించాలని పోస్టు కార్డుల ద్వారా సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. నాయకులు చెన్నూరి నాగరాజు, మెలుగూరి రమేష్, నాగుల శివ కుమార్, సూర్య, కుమ్మరి నాగార్జున, మారుపేర్ల బాధితులు లక్క శ్రావణ్, పాతపల్లి హరీష్, రాజు, బొమ్మక కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న మాల ఆత్మగౌరవ సభ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ లక్ష్మినరసింహ గార్డెన్‌లో ఈ నెల 29న మాల కులబాంధవుల, ఉద్యోగుల ఆత్మ గౌరవ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ మాల ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బుద్దం డానియల్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాల కుల బాంధవులు, ఉద్యోగులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. డిమాండ్లపై సభలో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. సదస్సుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, కెఆర్ నాగరాజు, మేడిపల్లి సత్యం, మాల వర్గానికి చెందిన ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల వెంకటస్వామి, కూడె అంజయ్య, సంయుక్త కార్యదర్శి ముడుసు లక్ష్మణ్, కోశాధికారి కోడి సంజీవ్ రావు, కనుమల్ల కొమురయ్య, దుస్స అశోక్ కుమార్, పండుగ భాను తేజ, గుడిసెల భీంసేన్ తదితరులున్నారు.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యం

- నియోజకవర్గంలో 27వేల ఎకరాలకు సాగునీరు
- 248 కోట్లతో పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్‌గ్రామంలో మోతే -2 ఓటి ద్వారా నీటిని అందించేందుకు పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని 4 ఓటిలకు 248 కోట్లు మంజూరు అయ్యాయని వీటి నిర్మాణాలు పూర్తి అయితే నియోజకవర్గంలో నాన్ కామండ్ ఏరియాగా ఉన్న 27వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రతి ఎకరానికి సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంకృత నిశ్చయంగా ఉందన్నారు.మోతే రిజర్వాయర్‌కు ప్రత్యామ్నయంగా చేపట్టిన మోతే కాలువ పనులను తొందరలోనే పూర్తి చేసి ఇక్కడి రైతుల కాళ్లు కడుగుతానని అన్నారు. కాల్వల కోసం తమ విలువైన భూములు దారదత్తం చేసినవారికి ఏమిచ్చిన రుణం తీర్చుకోలేమని వారికి ఎంత చేసిన తక్కువేనని రైతన్నలకు పాదాబివందనాలు చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీఎంపిపి చిలుక రవీందర్, చొప్పదండి పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, పలువురు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## మండల విద్యాధికారిగా దీక్షతులు శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల విద్యాధికారిగా దీక్షితులు శ్రీనివాస్ పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఎమ్మార్సీ భవనంలో ఆయన శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించగా ఎమ్మార్సీ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐఎస్ దుర్గం శ్రీనివాస్, సిఆర్పి ఆశోక్, బియ్యాల శ్రీకాంత్, భవిత ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్, కట్టెకోల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:** మహిళలు తప్పకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు చొప్పదండి మున్సిపల్ పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన సామూహిక శ్రీమంతాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణి దశనుండి మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడి సూచనలు వైద్యుల సూచనలు తప్పకుండా ఆచారించాలని అన్నారు. రక్తహీనతకు లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కమీషనర్ కె. నాగరాజు, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, జిల్లా వేల్పేర్ ఆదికారి సరస్వతి, జిల్లా ప్రోగ్రాం అధికారి సాజిదా, సిడిపిఒ కస్తూరి, సిఐ ప్రకాష్ గౌడ్, ఎస్సై గొల్లపల్లి అనూష, ఎసిడిపిఒ నర్సింగరాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రమదేవి, శశికిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండబాపూజి జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త :

పట్టణంలో పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు దండే రాజయ్య ఆధ్వర్యంలో కొండబాపూజి జయంతి వేడుకలను చేనేత సహకార సంఘ భవనంలో ఘనంగానిర్వహించారు. నేత కార్మికులు సాంబారి కనుకయ్య, కొక్కుల దేవయ్యను ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయ సాంబయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నాగేష్, పవర్‌లూమ్ యాజమాన్య సంఘం అధ్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్లు మహేశుని సంధ్య మల్లేశం, దండె జమున క్రిష్ణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమల్లనర్సయ్య, స్యాతం పురిషోత్తం, పెంటి భూమయ్య, కళ్యాణపుశ్రీనివాస్, జక్కని మల్లేశం, పలువురు చేనేత సంఘ కార్మికులు పాల్గొన్నారు.



## రాగంపేటలో విత్తన బంతుల తయారీ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో వాసవి క్లబ్ పిలుపు మేరకు విత్తన బంతులను తయారు చేశారు. విద్యార్థులతో 5200 బాల్స్‌ను తయారు చేశారు. తులసి, జామ, జువ్వి, మర్రి, రావి తదితర విత్తనాలతో వర్మి కంపోస్టు ఎరువు కలిపి చేయగా ఉపాధ్యాయులు అంగన్‌వాడ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ కరీంనగర్ అధ్యక్షులు నలుమాచు మనోహర్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, అంగన్‌వాడి ఉపాధ్యాయులు బొడ్ల సరోజన, పలువురువిద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వకాలం పాత నక్షాత్రోవ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని పూర్వకాలం పాత నక్షాత్రోవ అక్రమణలకు గురైందని దానిని తక్షణమే వెలికి తీయాలని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకు సమ్మక్క సారక్క జాతర కమిటి నిర్వహకులు చీకట్ల లచ్చయ్య విజ్ఞప్తి చేశారు. చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి రెడ్డి కాలనీలోని పాత మంచినీళ్ల బావి నుండి స్థానిక వివేకానంద విగ్రహం నుండి ఆర్నకొండకు వెళ్లే పాత త్రోవ అక్రమణలకు గురైందని ఆ త్రోవను అధికారులు సర్వేచేసి తీయాలని కోరారు. అతి ప్రాచీనమైన శివకేశవ ఆలయం, జ్ఞాన సరస్వతి ఆలయం, సమ్మక్క సారలమ్మ, ఎల్లమ్మ,మడేలయ్య, తదితర ఆలయాలకు వెళ్లాలంటే స్మశానం ముందు నుండి వెళ్లవల్సి వస్తుందని అన్నారు. పాత నక్ష త్రోవను అధికారులు గుర్తిస్తే స్మశానం నుండివెళ్లే పరిస్థితి ఉండదని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



## కొండ లక్ష్మణ్ బాపూజి సేవలు మరువలేనివి

చొప్పదండి ప్రభాతవార్త:



ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజి సేవలు మరువలేనివని పలువురు పద్మశాలి కుల బంధువులు అన్నారు. ఈ మేరకు ఆయన 109 జయంతి సందర్భంగా గీర్వాణి బి.ఎడ్. కళాశాలలో నిర్వహించిన జయంతి వేడుకలలో పలువురు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరిపురం శ్రీనివాస్, దూస కైలాసపతి, కొక్కుల కనుకయ్య, మారంపల్లి నాగభూషణం, సిరిపురం భాస్కర్, ఎలిగేటి జనార్దన్, అనుమండ్ల కనుకయ్య, మారంపల్లి లచ్చయ్య, దాసరి లక్ష్మీనారాయణ, మామిడాల సత్యనారాయణ, అనుమండ్ల అంజయ్య, భైరి చంద్రశేఖర్, సిరిపురంమొండయ్య, కట్ల మధు, రుద్ర ప్రభాకర్, సిరిపురం ప్రభాకర్, సిరిపురం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో బాపూజి జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోదుడు మాజీ మంత్రి కొండ లక్ష్మణ్‌బాపూజి జయంతివేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు, జూనియర్ సహాయకులు ఎ. అంజయ్య, ఎస్. రాజయ్య, నాయకులు మహేశునిమల్లేశం, దండెక్రిష్ణ,మున్సిపల్ సి బ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ కోసం మొదటి రాజీనామా చేసిందే కొండా లక్ష్మణ్ బాపూజీ

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవికి మొదట రాజీనామా చేసిందే కొండా లక్ష్మణ్ బాపూజీ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా అధికారులతో, నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళి అర్పిస్తున్నామని, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం నిబద్ధతతో పని చేసి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా మన ప్రభుత్వ హయాంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా పద్మశాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ క్రమం తప్పకుండా పిల్లలను పాఠశాలకు హాజరయ్యేలా పంపాలని మండల విద్యాధికారి ఒరుగంటి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని సనుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న దసరా సెలవులను పిల్లలు వృథా చేయకుండా చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, టీవిలకు దూరంగా ఉండేలా, మత్తు పదార్థాలు దరి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంపొందించుకునేందుకు సెలవు దినాల్లో ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ,



ఉపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, అంబటి శంకర్, వంగ శ్రీలత, ముప్పిడి ఊర్మిళ, మందాడి శ్రీనివాస్ రెడ్డి, మంచికట్ల గంగాభవాని, సూరంపల్లి శ్రీనివాస్, తల్లిదండ్రులున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నటరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చిలుక పెంటయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, మార్త సత్తయ్య, దుమ్ము ఆనంద్, బత్తుల కమలాకర్, సిరికొండ మల్లయ్య తదితరులున్నారు.

## కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని చందుర్తి మండల కళాకారుల నాయకులు షిరిడి మల్లేశం అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో హరిహర కళాభవన్‌లో జరిగిన కళాకారుల సదస్సులో చందుర్తి మండలంలో వివిధ గ్రామాల నుంచి కళాకారులు పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలివెళ్లారు. కళాకారులను ప్రభుత్వం ఆదుకొని పెన్షన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంతోపాటు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కళాకారులు ముందున్నారని గుర్తు చేశారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన కళాకారుల కోలాటాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన పండుగ ఎల్లయ్య (58) మద్యానికి బానిసై ఈనెల 18న పురుగుల మందు తాగాడు. గమనించిన తన భార్య పండుగ లక్ష్మి చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రతిమ హస్పటల్ కు తీసుకువెళ్లారు. శుక్రవారం చికిత్స పొందుతూ మరణించగా, మృతుని భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:




ఓదెల మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకల సందర్భంగా ఓదెలలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ... క్విట్ ఇండియా ఉద్యమంలో పోరాటం చేసి గైర్ ముల్కీ, ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధులు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని సేవలను కొనియాడారు. ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మెరుగు భీష్మాచారి, క్యాతం వెంకటేశ్వర్లు, క్యాతం రాజేంద్ర ప్రసాద్, క్యాతం శ్రీనివాస్, తుమ్మ మధుకర్, క్యాతం మల్లేశం, తిరుపతి, తాటికొండ సత్యం, సింగని రాజేందర్, క్యాతం జగదీశ్వర్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్నలేని చిన్నారులకు బియ్యం వితరణ

**- చిన్నారులకు అండగా జర్నలిస్టులు**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన కొండ్ర ప్రహర్ష( 24) ఇటీవల మృతి చెందగా వారి ఇద్దరు పిల్లలు అనాథలైయ్యారు.శుక్రవారం జర్నలిస్టులు కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వం చాటుకున్న జర్నలిస్టులు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంపెల్లి సతీష్,లంక స్వామి,సిరిసిల్ల అనిల్,కోరేవు అనిల్,కొమ్మెరరాజిరెడ్డి,మహ్మద్ రహీమోద్దీన్ పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## పేదలకు వరం పోషన్ అభియాన్

వేములవాడ, ప్రభాతవార్త.



పేదలకు వరం పోషణ అభియాన్ కార్యక్రమం అని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్నప్రాసన చేశారు. ఎమ్మెల్యే పిల్లలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయో వృద్ధులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న రాజన్న ఆలయ ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం శుక్రవారం 1251వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, మైపాల్ రెడ్డి, ఆలయ సిబ్బందితోపాటు ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ల రవి కుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు తదితరులున్నారు.

## మర్రిగడ్డ పాఠశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను చందుర్తి మండలంలోని మర్రిగడ్డ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన దర్శనీయ ప్రదేశాల చిత్రాలను మండల విద్యాధికారి ఒరుగంటి వినయ్ కుమార్ ప్రారంభించారు. ప్రపంచ స్థాయి గుర్తింపు నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్కృతి, సాంప్రదాయాలు, చరిత్రక, దర్శనీయ ప్రదేశాల చిత్రాల ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఆధ్యాత్మిక చింతన, దార్శనిక ప్రదర్శన పెంపొందించేందుకు వీటి సేకరణకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతి రావును మండల విద్యాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, గడప రఘుపతి రావు, ఉపాధ్యాయులు బండ శంకర్, సునీత, సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామంలోని కదారి నీలమ్మ (71) అనే మహిళా వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. తన తల్లి ఈనెల 26న రాత్రి 10 గంటలకు ఇంటి ముందు అరుగు పై పడుకోగా శుక్రవారం ఉదయం చూసేసరికి ఆమె కనిపించలేదని, ఆమె కోసం వెతకగా సమీపంలోని వ్యవసాయ బావిలో ఆమె మృత దేహం కనిపించిందని, కడుపునొప్పి భరించలేక జీవితం పై విరక్తి చెంది చనిపోయినట్లు మృతురాలు కుమారుడు దిలీప్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# అధికలోడ్ అధికవేగంతో నడిచే ఇసుక లారీలను నియంత్రించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

మంథని రూరల్ – ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో ఇసుక క్వారీలనుండి విచ్చల విడిగా ఇసుకను రవాణా చేసే లారీలను సంబం ధిత అధికారులు నియం త్రించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. శుక్ర వారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి వద్ద అతివేగంగా వచ్చి బోల్తాపడిన ఇసుక లారీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక క్వారీల నుండి నడిచే లారీలు, టిప్పర్లు అధిక బరువు, అదికవేగంతో డ్రైవర్లు మద్యం సేవించి నడుపుతున్నారని అందుచేతనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతు న్నాయని ఆయన పేర్కొన్నారు. ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా కనీస నిబంధనలు పాటించటం లేదని ఆన్నారు. గంగాపురి వద్ద జరిగిన ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవటం పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఇప్పటికైన సంబంధిత



అధికారులు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మంథని ప్రాం తంలో నడిచే ఇసుక లారీలు, టిప్పర్ల రవా ణాపై నిఘాపెట్టి ఇసుక పాలసీని పటిష్ఠంగా అమలు చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాబు రవి ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆకస్మికంగా తనిఖీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డీవో గంగయ్య ఆకస్మికత్వానికి చేశారు. ఈ సందర్భంగా రికార్డును పరిశీలించి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ధరణి మీసేవ,కళ్యాణ లక్ష్మీ, సమస్యలు తదితర అంశాలపై తహసీల్దార్ వకీల్ డిప్యూటీ తహసీల్దార్ శంకర్‌లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ ఒడి వకీల్ డిప్యూటీ తహసీల్దార్ శంకర్‌లు రాజేందర్,ఎండి అజీమ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున శ్రీ మార్కండేయ ఆలయం ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమ ధీరుడు తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన మహనీయుడు తెలంగాణ జాతిపిత అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.

## పాలకులు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



స్వాతంత్ర సమరయోధుడు తొలితరం తెలంగాణ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను పాలకులు కొనసాగించాలని పద్మశాలి సంఘం నాయకుడు మామిడాల రమేష్ అన్నారు. శుక్రవారం ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తా వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ప్రభుత్వం కొండా లక్ష్మణ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బూర్ల సత్యం,తాటిపల్లి సతీష్‌బాబు,రాములు,శ్రీనివాస్,రాజమౌళి,శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి సత్యనారాయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని పెద్దరాతుపల్లిలలో వరి పంటను వ్యవసాయ అధికారి నాగార్జున శుక్రవారం పరిశీలించారు. పరిశీలనలో భాగంగా వరికి ఆకు ఎండు తెగులు(బాక్టీరియా లీఫ్ బ్లైట్ బిఎల్‌బి) గమనించడం జరిగింది.దీనికి ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటో మైసిన్ లేదా స్ట్రెప్టో మౌసిన్ పిచికారి చేయాలి,పాము పొడ తెగులుకు ఎకరానికి 400 ఎంఎల్ హెక్సా కెనజోల్ పిచికారి గాని ఒకవేళ తెగులు అధిక మోతాదులో ఉంటే ఎకరానికి 100 ఎంఎల్ హెక్సా కెనజోల్ ఇసుకలో కలిపి చల్లాలి లేదా కాసుగమైసిన్ పిచాకిర చేయాలి మరియు నల్లి నివారణకు పెన్ ఫైరోక్సీమేట్ ఎకరానికి 350 ఎంఎల్ పిచికారీ చేయాలి మరియు సుడి దోమ గమనించడం జరిగింది. దీనికి ట్రై ఫ్లుమేజో పైరిం మందు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లి వైద్య శిబిరం

**- 74 మందికి వైద్య పరీక్షలు**

**- 6 గురు జ్వరపీడితుల గుర్తింపు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఖమ్మంపల్లి హెల్త్ వెల్నెస్



సెంటర్ అధికారి (ఎంఎల్‌హెచ్‌పి) బియ్యాని లావణ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దేవరకొండ ప్రమీల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 74 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. 28 మందికి మలేరియా టెస్టులు చేశారు. ఈ టెస్ట్‌ల్లో 6గురు జ్వరపీడితులను గుర్తించారు. వారికి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ ఆదేశాల మేరకు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సీజనల్ వ్యాధులు దరి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేస్మని, హెల్త్ సూపర్ వైజర్ రమాదేవి, సిబ్బంది శృతి, దుర్గమ్మ, సరిత, జయ, విజయలక్ష్మి తదితరులున్నారు.

## పిట్టర్లు పంపు ఆపరేటర్లకు శిక్షణ

ఎలిగేడు,ప్రభాతవార్త :

గ్రామాల్లో పిట్టర్లు పంపు ఆపరేటర్లకు సహాయకుల పాత్ర కీలకమని ఎంపీడీవో భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూలపల్లి ఎలిగేడు మండలాల మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఎలక్ట్రికల్ ప్లంబర్,ఆపరేటర్స్ వాటర్ క్వాలిటీ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎంపీవో అనిల్‌రెడ్డిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని వార్త



## నుములపై నమోదైన కేసుల్లో హైకోర్టులో ఊరట

మంథని రూరల్ – ప్రభాతవార్త

మంథని పోలీసుసర్కిల్ పరిధిలోని మంథని, రామగిరి పోలీసుస్టేషన్లలో మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్‌పైన నమోదైన కేసుల్లో ఏలాంటి చర్యలు చేపట్టరాదని పిటిషనర్‌ను ఏలాంటి ఇబ్బందులకు గురిచేయరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మంథని మాజీ ఎమ్మెల్యే అతని అనుచరులు తనపైన తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీనిలో భాగంగానే పదిరోజుల వ్యవధిలోనే నాలుగు కేసులు నమోదు చేశారని తనకు న్యాయం చేయాలని కోరుతూ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు జస్టిస్ విజయసేనారెడ్డి పిటిషనర్ న్యాయవాది వాదనలు విన్న న్యాయమూర్తి నాలుగు కేసుల్లో తుది ఆదేశాలు వెలువడే వరకు దర్యాప్తు నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు పిటిషనర్‌పై ఏలాంటి చర్యలు తీసుకోరాదని పేర్కొన్నారు. పిటిషనర్ తరుపున హైకోర్టు సీనియర్‌న్యాయవాది రవిందర్‌రెడ్డి, న్యాయవాది శరత్ వాదనలు వినిపించారు.

## స్వయం పాలనా కెరటం కొండా లక్ష్మణ్ బాపూజీ

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ**

మంథని రూరల్ – ప్రభాతవార్త



పోరాటంలో పాల్గొన్న అనంతరం తెలంగాణ స్వయం పాలన కోసం ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆత్మగౌరవం కోసం పోరాటం నడిపిన తొలితరం ఉద్యమ నేతగా కొండ లక్ష్మణ్‌బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ కమీషనర్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపిడిఓ తనిఖీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఇప్పల్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను ముత్తారం ఎంపిడిఓ ఎం.సురేష్ శుక్రవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే చిన్నారుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెనూ ప్రకారం అన్ని రకాల పౌష్టికాహారాలను అందించాలని సూచించారు. చిన్నారుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఆయన వెంట ఎఎస్ఎం దుర్గ, అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు.

# వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు ప్రయోజనకరం

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 128 వ సర్వ సభ్య సమావేశం చైర్మన్ కొంజర్ల వెంకటయ్య,అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సొసైటీ సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ రైతులకు సహకార సంఘాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని నిరంతరం సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్షాకాలం పంటకు సన్నరకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు కొంజర్ల వెంకటయ్య, పుల్లూరి వేణుగోపాలరావు,వైస్ చైర్మన్ ముత్తు లింగం,సిఈఓ సుధాకర్,ఏఓ ప్రత్యూష,సహకార సంఘం డైరెక్టర్లు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి దశ ఉద్యమకారులు కొండా లక్ష్మణ్ బాపూజీ

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ తొలి దశ ఉద్యమకారులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు,స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పరితపించిన తొలితరం ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడి బజార్‌లో శుక్రవారం వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అదనపు కలెక్టర్లు రాంబాబు,గౌతంరెడ్డిలు సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు.తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.వారి పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నాం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యాండ్ లూమ్,టెక్స్టైల్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ అందరి వాడు,అలిశెట్టి ప్రభాకర్ కాంస్య విగ్రహానికి తన వంతుగా కృషి చేస్తా,జగిత్యాల జిల్లా కేంద్రం టిఆర్‌నగర్‌లో అన్ని కుల సంఘాల భవనాలకు స్థలం కేటాయించడం జరిగిందని పద్మశాలి సంఘం అభివృద్ధికి గతంలో 30 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు.అధికారిక కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించాలని ఎమ్మెల్సీ రమణ ఫోటో కూడా పెట్టాలని అధికారులను కోరారు.అనంతరం ఎమ్మెల్యే,అధికారులను సన్మానించిన సంఘ సభ్యులు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయిబాబా,కమిషనర్ సమ్మయ్య,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు భోగ చిన్న జిఆర్,కార్యవర్గ సభ్యులు,కౌన్సిలర్లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాధికారి సరస్వతి

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున జూలపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మం డల విద్యాధికారి సరస్వతిని మండల శాఖ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో మండలశాఖ అధ్యక్షులు పెంచాల ముత్యంరావు,ప్రధాన కార్యదర్శి బొల్లం ప్రవీణ్,రాష్ట్ర అసోసియేట్ గడ్డం అనంతరెడ్డి,ఆకుల రాజయ్య,జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు కుమారస్వామి,మండల మహిళా కార్యదర్శి పోతునూరి సునీత,సంఘ నాయకులు ప్రదీప్,నేదునూరి శ్రీనివాస్,జడ్పిహెచ్ఎస (బాలికల)స్టాఫ్, సిఆర్పిలు తిరుమల,సతీష్,ఎంఆర్సి స్టాఫ్ ప్రియాంక,మధు, అనిల్, సుధాకర్,బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో రేచపల్లి గ్రామానికి చెందిన వెంకటసాయికి మంజూరైన 10వేలు,లతకు 19 వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులను,పోతారం గ్రామానికి చెందిన పెద్ద గంగారాంకి మంజూరైన 7500 రూపాయల సిఎం సహాయనిధి చెక్కును అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కెడిసిసి,జిల్లా మెంబర్ ముప్పాళ్ల రాంచందర్‌రావు,మాజీ సర్పంచ్ నారాయణరావు, కౌన్సిలర్ కూతురు రాజేష్,నాయకులు ప్రభాత్‌సింగ్ ఠాగూర్,కత్రోజ్‌గిరి, రామకృష్ణరెడ్డి,కచ్చు హరీష్,శేఖర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను చందుర్తి మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి తహశీల్దార్ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి లక్ష్మణ్ బాపూజీ ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత, ఆర్ఐ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయం ముందు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణిలు మాట్లాడారు. సిఎంపిఎఫ్‌లో జరిగిన వెయ్యి కోట్ల కుంభకోణంపై సిబిఐచే విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సాధించిన వాస్తవ లాభాలు 4701 కోట్లలో 33శాతం వాటా 1551.34 కోట్ల రూపాయలను కార్మికులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో బిఎంఎస్ ఎల్లప్పుడూ కార్మికుల వెన్నంటే ఉండి ముందుండి పోరాడుతుందని అన్నారు. నాయకులు కర్రావుల మహేష్, సాయవేణి సతీష్, ఆకుల వీరేశం, మహాత్మ లింగయ్య, జనగాని రవీందర్, సాయి పవన్, బండారి శ్రీనివాస్, గోగుల రవి, గుండబోయిన భూమయ్య, బండారి శ్యాంసుందర్, చిగురు లక్ష్మణ్, మనోహర్, శ్రీకాంత్, సాయిబాబా, వినోద్, శివరాం, నాగమణి, భాగ్యలక్ష్మి తదితరులున్నారు. అనంతరం అధికారులకు వినతి అందజేశారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ లక్ష్మీనగర్ పట్టణ అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు క్రిష్ణవేణి, చల్లా రవీందర్ రెడ్డి, కాగితం శ్రీనివాస్, జంబోజు భాస్కర్, చింటూ, ఇరుగురాళ్ల శ్రావణ్, మహేందర్, రామరాజు, నాగరాజు, ఒదెలు, వడ్లూరి రాములు, ఆవునూరి వెంకటేష్, గుర్రం పద్మ, లక్ష్మి, సీత తదితరులున్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల నుంచి దసరా కానుకగా 5వేల రూపాయల బోనస్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇల్లందు గెస్ట్ హౌస్‌లో మద్దెల శ్రీనివాస్ అధ్యక్షతన కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి బాలరాజు హాజరై సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లింపునకు నిర్ణయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జనగామ శ్రీనివాస్, ఉల్లంగుల రమేష్, మోయిద్ సన్నీ, ఒరుగంటి కృష్ణ, కాంట్రాక్ట్ కార్మికులున్నారు.

# సంక్షేమం, వైద్యం, విద్య కోసం ఖర్చుకు సింగరేణి వెనుకాడదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, వైద్యం, విద్య కోసం ఖర్చుకు యాజమాన్యం వెనుకాడదని ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. ఓసిపి 3లో ఇపి ఆపరేటర్‌గా పని చేస్తున్న ముదాం సత్యనారాయణ కుమారుడు రాహుల్‌కు సంబంధించి సింగరేణి యాజమాన్యం మంజూరు చేసిన ట్యూషన్ ఫీజు రియంబర్స్‌మెంట్ 3లక్షల 35వేల రూపాయల చెక్కును జిఎం ఎల్వి.సూర్యనారాయణ శుక్రవారం అందజేశారు. ఎంటిఏ ఐఐఎం ఇండోర్‌లో సీట్ సాధించిన రాహుల్ ఉన్నత చదువుల కోసం 20లక్షల రూపాయలు మంజూరు కాగా, ట్యూషన్ ఫీజు రియంబర్స్‌మెంట్ నాలుగో విడతగా 3లక్షల 35వేల రూపాయల చెక్ అందించినట్లు తెలిపారు. ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఉన్నారు.

# కార్యదర్శులు జవాబుదారీ తనంగా పనిచేయాలి

రామగిరి-ప్రభాతవార్త

రాబోయే బతుకమ్మ పండగను దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామ పంచాయతీలలో బతుకమ్మ ఆడే ప్రదేశాలలో బుష్ క్లియరెన్స్,లైట్లు ఏర్పాటు చేయాలని కార్యదర్శులకు డీపీఓ వీర బుచ్చయ్య ఆదేశించారు.రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో వారు పాల్గొన్నారు.స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా షెడ్యూల్ ప్రకారం రోజు వారీ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని,ఇంటింటికీ డ్రై డే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని,సపాయి కార్మికులకు అన్ని గ్రామ పంచాయతీలలో సబ్బులు,కొబ్బరినూనె,బెల్లం పంపిణీ చేయాలని కార్యదర్శులకు సూచించారు.ఎంపిడిఓ శైలజా రాణి,తహసీల్దార్ రామచంద్ర రావు,డిఎల్‌పిఓ సతీష్ కమార్,ఎంపిఓ ఉమేష్,మెడికల్ ఆఫీసర్ ప్రదీప్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శృతి,ఇరిగేషన్ ఏఈ రమేష్,వెటర్నరీ డాక్టర్ దుర్గా ప్రసాద్,మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైరల్ జ్వరాల నియంత్రణకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఆసుపత్రి అభివృద్ధి సమావేశం**
**- దుకాణాల అద్దె పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** వైరల్ జ్వరాలను నియంత్రించేందుకు ఆసుపత్రికి వచ్చే రోగులను పరిశీలించిన తరువాత అవసరమైన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సులా _నాబాద్ ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి పని తీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్సమీక్షించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి సమావేశాన్ని నిర్వహించుకోవాలని, ఆసుపత్రి దుకాణాలకు సంబంధించి అద్దె పెంపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పని తీరుపై రివ్యూ నిర్వహించిన కలెక్టర్ ప్రతి అంశానికి సంబంధించి రిపోర్టు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రికి దాదాపు 400 మంది అవుట్ పేషంట్లు రెగ్యూలర్గా వస్తున్నారని, వీరికి మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, సంబంధిత అధికారులు

# స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీది అలుపెరగని కృషి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీది అలుపెరగని కృషి అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమికి పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి కొండా లక్ష్మణ్ బాపూజీ మహానీయుడని, మలిదశ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని గొప్ప వ్యక్తని కొనియాడారు. వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఇన్స్పెక్టర్లు రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామనమూర్తి, సంపత్, సూపరింటెండెంట్ ఇంద్రసేనా రెడ్డి, మనోజ్కుమార్, సంధ్య తదితరులున్నారు.

## కొండాలక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రలోని బైపాస్ రోడ్లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు బడుగు, బలహీన వర్గాల కోసం బాపూజీ చేసిన కృషి మరువలేనిదని మనమంతా వారు చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ (రెవెన్యూ) సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక సదస్సుల ద్వారా మేదస్సు పెరుగుతుంది

**అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** యువతలో ఉన్న మేధస్సును పెంపొందించడానికి వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కరీంనగర్లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా సైన్స్ మ్యూజియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన)లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించి, వైజ్ఞానిక ప్రదర్శన గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజులు యువజన ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. యువజన ఉత్సవాల్లో ప్రతిబ కనపరచిన వారిని రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సైన్స్ అధికారి కె. జైపాల్, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్ యువజన, స్వచ్ఛంద, మహిళ సంఘాల ప్రతినిధులు పలు కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాన్ని సందర్శించిన తమిళనాడు డిసిసిబి బ్యాంకు బృందం



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం దేశంలోనే అగ్రగామిగా నిలవడంతో ఈ సహకార సంఘ పనితీరుపై అద్యయనం చేసేందుకు తమిళనాడు డిసిసిబి బ్యాంకు బృందం శుక్రవారం సహకార సంఘాన్ని సందర్శించారు. ఆర్సిఎస్ సిబ్బంది పిఎసిఎస్ కార్యదర్శులు 40 మంది తదితరులు సందర్శించి ఇక్కడి సహకార సంఘ పనితీరును ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి ముఖ్య కార్యనిర్వహణ అధికారి కల్లెం తిరుపతి రెడ్డి జిల్లా అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, లంబు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజి సేవలే మరువలేనివి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ఆచార్య కోండ లక్ష్మణ్ బాపూజి సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కొనియాడారు. అచార్య కొండ లక్ష్మణ్ జయంతి సందర్భంగా సమీకృత కార్యాలయంలో బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజి అశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ మనోహర్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డిపిఆర్వో శ్రీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** గల్ఫ్ కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కొసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎన్నికల హామిలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ కోసం పథకాలను అమలు చేస్తామని అని నేడు గల్ఫ్ కార్మికులకు కోసం జ్యోతిరావు పూలే భవనంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జీవో సిఎం తీసుకరావడం జరిగిందని అన్నారు. గల్ఫ్లో మరణించిన కుటుంబానికి 5లక్షల రుపాయలు వారి అండగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభకర్ హెల్ప డెస్క్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం హామిలకు తప్ప అమలు చేయడంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాదితులను అదుకోవడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గల్ఫ్లో మరణించిన వారి సంఖ్య 2100పైన జరిగిందని అన్నారు. గల్ఫ్లో ఎమైన సమస్యలు ఇబ్బంది ఎదురైతే వారి సమస్యల పరిష్కరం కోసం సలమా మండలి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాజన్న అలయం అభివృద్ధికి ఏట 100 కోట్లు ఇస్తామని ముంపు గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరం కాలేదని అన్నారు. గల్ఫ్ కార్మికుల అండగా నేను ఉంటానని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజి డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెటన ఛైర్పర్సన్ వేలుమల స్వరుప తిరుపతి రెడ్డి కాగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన వయోవృద్దుల "వాక్ థాన్"

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లలు వికలాంగులు వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వయోవృద్దుల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం కరీంనగర్లో వయోవృద్దులకు వాక్ థాన్ కార్యక్రమం నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే మైదానం నుండి కల్టెక్టరేట్ వరకు సాగిన ఈ ర్యాలీలో వృద్దులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ వాక్ థాన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్దులు నిత్యం యోగా, వ్యాయమం తప్పనిసరిగా చేయాలని సూచించారు. నడక ద్వారా వయోవృద్దులు ఉల్లాసంగా జీవించవచ్చని అన్నారు. ఈ వాక్లో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, వయోవృద్దుల సంక్షేమ సంఘాల బాధ్యుడు సముద్రాల జనార్ధన్రావు, మోసం అంజయ్య, పెండ్యాల కేశవరెడ్డి, సీడిపివో సబిత, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈ డబ్ల్యూ కో ఆర్డినేటర్ శ్రీలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రాజీనామా చేయాలి

**-మంద కుమార్ మాదిగ**

హసన్ పర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ప్రవర్తించి, మాదిగల ఓట్లతో గెలిచిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా మాలలకు మద్దతుగా మాట్లాడినందుకు వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి దమ్ముంటే మళ్ళీ గెలవాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ సవాల్ విసిరారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారపు భిక్షపతి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంద కుమార్ మాదిగ మాట్లాడాడు. మాల సామాజిక వర్గమైన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి కట్టబెట్టడానికి వకాలత్ పుచ్చుకున్న ఎమ్మెల్యే నాగరాజు హైదరాబాద్లో మాలల సమావేశానికి హాజరై వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమాల ఫలితంగానే మాల, మాదిగల ఐక్యత పటిష్టమైనదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే నాగరాజు మాదిగలను కాదని వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఏ గల్లీలో తిరగలేడని హెచ్చరించారు. దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి, మళ్ళీ గెలిచి తన నిజాయితీని నిరూపించుకోవాలని సూచించారు. 2018లో ఎస్సీ ఎస్టీ చట్టాన్ని బలపరుస్తూ వరంగల్ మహానగరంలో మందకృష్ణ మాదిగ నిర్వహించిన భారీ బహిరంగ సభను గుర్తుకు తెచ్చుకోవాలని నాగరాజుకు సూచించారు. అదేవిధంగా ప్రజా గాయకుడు గద్దర్పై కాల్పులు జరిపినప్పుడు నాగరాజు ఎక్కడున్నాడని, ఆ సంఘటనను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. అదే సమయంలో మందకృష్ణ మాదిగ బహిర్గతంగా కాల్పుల సంఘటనను బహిర్గతంగా ఖండించి గద్దర్కు అండగా నిలిచాడని గుర్తు చేశాడు. ఇప్పటికైనా మాదిగలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మందకృష్ణ మాదిగకు క్షమాపణ చెప్పి నియోజకవర్గంలో తిరగాలని, లేనిపక్షంలో మాదిగలు ఐక్యమై తనని ఎదుర్కోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు దినేష్ మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు పుట్ట రవి మాదిగ, మహేందర్, ఆరెపల్లి పవన్, గద్దల సుకుమార్, బండారి సురేందర్, మేకల రమేష్, ఎర్ర రాము, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, అరవింద్, రాజారపు కిరణ్, వీరస్వామి, స్మారత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాట యోదుడు మన కొండా లక్ష్మణ్ బాపూజి

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల,ప్రభాతవార్త:



ప్రజాపోరాట యోదుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రజా పోరాట యోదుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969లో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్పూర్తిగా నిలిచారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ తెలంగాణ ఉద్యమం వరకు ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు సాగిన సుదీర్ఘ ఉద్యమాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ సారధ్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆయన నివాసంలోనే పురుడు పోసుకుందన్నారు. రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ఆ మహనీయుడిని సమున్నతంగా గౌరవించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :



తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి నేతృత్వంలో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభిస్తూ విద్యార్థినుద్దేశించి ప్రసంగించారు. ప్రకృతిలో కాలానికి అనుగుణంగా దొరికే పూలను పొందికగా పేర్చి పూజించడంలో మహిళల్లో ఉన్న సృజన కనబడుతుందన్నారు. పండుగ ద్వారా వచ్చే ఆనందం మనలో కలకాలం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య పి.అమరావేణితోపాటు ఆచార్య ఎస్.నరసింహాచారి, డా.ప్రగతి, డా.ఫణీంద్ర, డా.బిఎస్ఎల్ సౌజన్య పాల్గొన్నారు.

## బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శం అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ బీసీసెల్ సంచాలకులు డా.ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియంలోని సెల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్రిటీష్ ప్రభుత్వానికి నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు, అసలు సిసలైన గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్లాల్, పుల్లూరి సుధాకర్, డా.అనితారెడ్డి, డా.చిర్రరాజు, ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

నడికూడ,ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా పరకాల నియోజక వర్గం నడికూడ మండలం సర్వాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకులు భోగి ఓదెలు, మొరె మల్లయ్య లను శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఇరువురి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్జ్యోతి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడని, ప్రత్యేక తెలంగాణ సాధనలో తన పాత్ర కీలకమని, మలిదశ ఉద్యమంలో తన ఇంటిని దానం చేసిన గొప్ప మానవీయ వ్యక్తి అని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి క్వింటాల్ కు గరిష్ఠ ధర రూ. 7400

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం కాటన్ విడి పత్తి 186 క్వింటాళ్ళు 36 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ. 7400, మోడల్ ధర 7350, కనిష్ట ధర 7000 పలికిందని, కాటన్ బ్యాగ్స్ లలో 44 క్వింటాళ్ళు 30 మంది రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర 6700, మోడల్ ధర 6600, కనిష్ట ధర 6000 పలికిందని మార్కెట్ సెక్రటరీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శని, ఆదివారాలలో మార్కెట్కు సాధారణ సెలవులు కాగా తిరిగి ఈనెల 30న సోమవారం మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని మార్కెట్ సెక్రటరీ తెలిపారు.

## ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు ఈనెల 30వ వరకు అవకాశం

జమ్మికుంట, ప్రభాత వార్త:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ దూర విద్యలో బిఏ, బీకాం, బిఎస్సి కోర్సులలో ప్రవేశాలకు ఈనెల 30వ తేదిన చివరి అవకాశం అని ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుకున్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 నెంబర్ కు గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ లో గానీ సంప్రదించాలని సూచించారు.

## గీత కార్మికునికి జైపూర్ ఫుట్ అందజేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన కోల రాజయ్య (65) అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు కుడి కాలు కోల్పోయాడు. ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆపరేషన్ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో భగవాన్ మహవీర్ ట్రస్ట్ సౌజన్యంతో అతనికి జైపూర్ ఫుట్ ను అందించారు. ఆలయ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమే విద్యా, వైద్యం, ఉపాధి అని, ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో మా సేవా కార్యక్రమాలు గత సంవత్సరం నుండి చేస్తున్నామని, నరహరి ఐఏఎస్ మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో ఉండి కూడా జన్మభూమి పై సేవ చేయడం చాలా అభినందనీయమని అన్నారు.

## హైదరాబాద్ లో సన్మాన సభకు తరలిన ఉద్యమకారులు

ఓదెల, ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమాన్ని సికింద్రాబాద్ లోని హరిహర కళ భవన్ లో జరిగే సభకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమకారులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని, రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని, ఎన్నడు తిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల గుర్తింపు ఇస్తామని, 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సిఎం, మంత్రులకు, ఎంపిలకు, ఎమ్మెల్యేలకు ఉద్యమకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో చాలా మంది పేద, మధ్య తరగతి ఉద్యమకారులు ఉన్నారని, రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి చాలా ఆర్థికంగా నష్టపోయామని, కనీసం ఇప్పుడైనా రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు బయలుదేరుతున్న ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిద్దాం

మెట్పల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య సమరయోధుడు తొలి తరం ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు వేర్వేరుగా పేర్కొన్నారు. మెట్పల్లి పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రీ చౌరస్తా వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్రావు ఆయన నివాసంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, రుత్త నారాయణ, కూన గోవర్దన్, కుతుబ్పాషా, గద్దల భరత్, పొన్నాల రమేష్, గుడూరి తిరుపతి, రమణ, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.